
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 308 | ది. 19-2-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 308 | Date : 19-2-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## విశాఖలో రాష్ట్రపతి



**విశాఖ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశాఖపట్నంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. 71 యుద్ధ నౌకల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల హాజరయ్యారు.

# పెట్టుబడుల సాకారంపై నిరంతరం దృష్టి

- ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- 15వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- ఈ ప్రాజెక్టులతో 22,407 మందికి ఉద్యోగావకాశాలు



**అమరావతి, ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంశాల్లోనూ ప్రాతిపదిక కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటివరకు ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల యాజమాన్యాలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరిపి ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం వివిధ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన 27 ప్రాజెక్టుల ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.29,021 కోట్ల విలువైన ప్రాజెక్టులకు 15 వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలియచేసింది. వీటి ద్వారా 22,407 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి మెగా ప్రాజెక్టులు వరుసగా ఏర్పాటు కావాల్సి ఉందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూ కేటాయింపులు జరిపినప్పటికీ నిర్ణీత కాల వ్యవధిలో పనులు ప్రారంభించని సంస్థలతో సంప్రదింపులు జరపాలని, నిర్మాణానికి ముందుకు రాకుంటే భూములు వెనక్కి తీసుకునేందుకు వెనకాడవద్దని చెప్పారు. దీనిపై మంత్రుల కమిటీ దృష్టి పెట్టి.. అవసరమైతే అనుమతులు రద్దు చేయాలన్నారు. ప్రతీ ఒప్పందమూ వేగంగా సాకారం కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేలా ఎన్నారైలను ఆహ్వానించాలని అధికారులను సీఎం నిర్దేశించారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులు మరిన్ని వచ్చేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అలాగే సొంత భూముల్లో ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునేవారికి అదనపు ప్రోత్సాహకాలు అందించే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**ఐకానిక్‌గా విశాఖలో 'భారత్ మండపం' ..** విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. సూర్యలంక, పోలవరం, పులికాట్, గండికోట, శ్రీశైలం, మదనపల్లి, హార్స్లీ హిల్స్ వంటి క్లస్టర్లు ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయా క్లస్టర్లలో షాపింగ్ మాల్స్, హోటల్స్ వంటివి వస్తే పర్యాటకుల్ని మరింతగా ఆకట్టుకోవచ్చని చెప్పారు. విశాఖలో భారత్ మండపం వస్తోందని అది ఐకానిక్‌గా నిలిచేలా చూడాలన్నారు. దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా నిలవాలన్నారు. అలాగే ప్రతీ జిల్లాలో శిల్పారామాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ, ఏలూరు లాంటి ప్రాంతాలు సహా రాష్ట్రంలో మరిన్ని హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. 50 వేల రూములు లక్ష్యం కావాలన్నారు. రాష్ట్రంలో జాతీయ స్థాయి మెగా ఈవెంట్లు కూడా జరగాల్సి ఉందన్నారు. స్పోర్ట్స్ సిటీ, క్రియేటివ్ సిటీ ఎకో సిస్టం లాంటివి రాష్ట్రంలో నెలకొనాలన్నారు. హెల్త్ టూరిజం కూడా గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. తిరుపతిలో కలినరీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై ఏపీలోని ఆహార రంగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని, హాస్పటాలిటీలో డీమ్డ్ యూనివర్సిటీ వంటి వాటిని ప్రమోట్ చేయాలని సీఎం చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లోనూ విప్లవాత్మకమైన మార్పులు అందిపుచ్చుకోవాలన్నారు. ఆక్వా కల్చర్‌లో వాల్యూ అడిషన్ జరిగినప్పుడే, అమెరికాకు ఎగుమతులు మళ్లీ పెరిగే అవకాశం ఉంటుందన్నారు. దీంతో డైరీ, పౌల్ట్రీ, లైవ్ స్టాక్, మీట్ ఎగుమతులూ పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతిని మ్యారేజ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దాలన్ని సీఎం సూచించారు.

**ఉద్యోగాల వివరాలతో నైపుణ్యం పోర్టల్..** ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష చేస్తానని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన ప్రాజెక్టులతో పాటు సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఒప్పందం జరిగిన ప్రాజెక్టుల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. కార్యకలాపాలు ప్రారంభించే తేదిని కూడా స్పష్టంగా పేర్కొనాలన్నారు. ఇప్పటివరకు యువతకు లభించిన ఉద్యోగాల వివరాలు నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించాలని సూచించారు. ఇంకా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలిసేలా రియల్ టైమ్‌లో అప్డేట్ చేయాలన్నారు. త్వరలో వేర్ హౌసింగ్ పాలసీని కూడా తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. విశాఖ, విజయవాడ తిరుపతి నగరాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశాలు జరగ్గా మొత్తం రూ.9,03,726 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 8,58,082 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

# బుద్ధుడు, అంబేద్కర్ మార్గంలో మా పాలన

- బుద్ధుడు, అంబేద్కర్ ల ఆలోచనలే సమస్యలకు పరిష్కారం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** గౌతమ బుద్ధుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ దార్శనిక మార్గంలో మా ప్రజాప్రభుత్వం పరిపాలన కొనసాగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా పేర్కొన్నారు. బుద్ధుడు, అంబేద్కర్ లు ఆలోచనల విధానమే సకల సమస్యలకు పరిష్కార మార్గమని అయన చెప్పారు. నెక్లెస్ రోడ్ సర్కిల్ వద్దనున్న అబేద్కర్ స్మృతివనం వద్ద విశ్వశాంతిని కాంక్షిస్తూ పాదయాత్ర చేస్తున్న థాయిలాండ్, భారతీయ బౌద్ధ సన్యాసులతో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా కార్మిక శాఖమంత్రి వివేక్ వెంకట స్వామి, బుద్ధవనం ప్రాజెక్ట్ ఓఎస్డీ మల్లేపల్లి లక్ష్మయ్య, కాకి మాధవరావ్ ఐఏఎస్ (మాజీ ప్రధాన కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బుద్ధవనం గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. అందులో భాగంగా నిధులు కేటాయించడమే కాకుండా ఓఎస్డీ మల్లేపల్లి లక్ష్మయ్యను నియమించి అన్ని కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. నాగార్జున సాగర్ వద్దనున్న బుద్ధవనం చాలా అద్భుతంగా ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం బుద్ధవనం ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. . అక్కడకు వెళితే మానసిక ప్రశాంతత ఏర్పడుంది. బౌద్ధులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. బుద్ధవనం ఒక అద్భుతమైన పర్యాటక మరియు ఆధ్యాత్మిక కేంద్రమని ఆయన చెప్పారు. ఇక్కడ వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంటుంది. బౌద్ధ భిక్షువులకు, పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలను మేము ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. నెక్లెస్ రోడ్ లోని బాబా సాహెబ్ అంబేద్కర్ సెంటర్ లో మనమంతా సమావేశం కావడం మంచి విషయమని అన్నారు. ఈ కేంద్రంలో బాబా సాహెబ్ అబేద్కర్ జీవిత చరిత్రను, వారి సందేశాలను, వారి చూపించిన మార్గాన్ని రేపటి తరాలకు తరానికి తెలియజేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ గారు మన దేశానికి అందించిన రాజ్యాంగం, సామాజిక న్యాయం పట్ల వారికి ఉన్న నిబద్ధతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. థాయిలాండ్ నుంచి 70 మంది, మరో 30 మంది భారతీయ బౌద్ధ బిక్షువులు ఫిబ్రవరి 2న కర్నాటకలోని కలబురిగి నుంచి పాదయాత్రను మొదలు పెట్టారు. మార్చి 1 నాటికి నాగార్జున సాగర్ లోని బుద్ధవనం వరకూ వారి పాదయాత్ర కొనసాగునుంది.

## బాంబు బెదిరింపు.. న్యాయవాదుల పరుగులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. నాంపల్లి క్రిమినల్ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో న్యాయమూర్తులు, అడ్వకేట్‌లు, సిబ్బంది కోర్టు నుంచి పరుగులు తీశారు. బాంబ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. బాంబులు అమర్చామని, 12 గంటల ఐదు నిమిషాలలోగా పేలుతాయని కరీంనగర్ జిల్లా కోర్టుకు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఏపీలోని రాజమహేంద్రవరం జిల్లా కోర్టుకు సైతం బాంబు బెదిరింపులు వచ్చాయి.

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

–రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి



**నూజివీడు/ఏలూరు,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** నూజివీడు నియోజకవర్గ పరిధిలోని గిరిజన వసతి గృహం, మరియు బి, సి, వెల్ఫేర్ వసతి గృహం, వారి పని తీరుపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన నివేదిక పై సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్ధసారధి. మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా నూజివీడు నియోజకవర్గము లోని నూజివీడు ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహంలో పలు వసతులు, శానిటేషన్, ఆహార మెనోలోని, టాయిలెట్స్, మరియు ఇతర వసతుల సౌకర్యాలు పనితీరు,67శాతం బాగోలేదు అని పూర్తిగా అధ్వానంగా ఉందని అధికారుల పనితీరుపై మండిపడ్డ మంత్రి వర్యులు.జిల్లాలో మిగిలిన నియోజక వర్గాల్లో పనితీరు 80 శాతం మెరుగ్గా ఉండగా, నూజివీడులో 33 శాతం మాత్రమే పనితీరు మెరుగ్గా ఉందని నివేదికలో రావడంతో మండిపడ్డ మంత్రి, ఒక నెలలో పని తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రివర్యులు. హాస్టల్ వార్డెన్స్ పనితీరుపై జిల్లా అధికారులతో మాట్లాడి పనితీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేస్తానని హెచ్చరించిన మంత్రివర్యులు, ఇతర అధికారులు జిల్లా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని హెచ్చరించిన మంత్రివర్యులు.ప్రతి రోజు హాస్టల్లో అందించే ఆహారం, ఇతర సౌకర్యాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్, మరియు, జిల్లా అధికారులకు కార్యాలయ సిబ్బందికి తెలియజేయాలని ఆదేశించిన మంత్రివర్యులు.సడన్ విజిట్ కి వస్తానని వచ్చే సమయానికి పనితీరు మెరుగ్గా లేక పోతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE III ADDL . SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**

O.S.NO.842/2018

Between :
1. Smt. Kusuluru Suseela
2. Kusuluru Srinivasulu Reddy
------Plaintiffs
1. Mohammed Meharunnisa
And 6 Others
------Defendants

To.,
To :
Respondent No.7
Shaik Shajida W/o Shaik Sukur, aged about 43yers, Resident of. D.No:13-21-3A, Jhandachettu street, Pinapadu, Tenali, Guntur Dist

**NOTICE**

పైన పేర్కొనబడిన ఇంజక్షన్ దావా గ్రంథం నందు 4 వ ప్రతివాది అయిన శ్రీమతి షేక్ బిబి గారు కాల ధర్మం చెందినందున ఆమె యొక్క వారసులైన 7వ ప్రతివాదిని పార్టీగా చేర్చుటకు పిటిషనర్ I.A. No. 257/24 ఆలస్యమును మన్నించమని, I.A.No. 255/24 Abatement Set Aside చేయమని మరియు IA No.256/24 legal representatives గా చేర్చమని మూడు పిటిషన్లు దాఖలా చేసి ఉన్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి పైన పేర్కొన్న 7వ ప్రతివాది ది. 19/2/2026 తేదీన ఉదయం 10:30 కు పైన తెలిపిన కోర్టు ముందు మీరు గాని మీ వకీల్ ద్వారా గాని హాజరుకావలెను. లేనిచో మీ పరోక్షమున స్వీకరించి కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుదురు.

**వాయిదా తేదీ : 19/2/2026.**

ఇట్లు
**సిహెచ్ సుబ్బారావు, అడ్వకేట్**
**అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ.**
**సెల్ 98482 77646**



**మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**

ఒరిజినల్ దావా నెం : 2/2022

మద్య:–
1. ఈమని కోటిరెడ్డి (మరణించినారు)
2. ఈమని జ్యోతి
3. ఈమని నాగ శాయి దివ్య
4. ఈమని శివ శాయి దివ్య
------వాదులు

మరియు
1. బచ్చు అమర్‌నాధ్
2. రామ తోట రామ్‌జీ
3. రాంపిళ్ళ శివ, తండ్రి రామారావు వయసు 38 సం॥లు డోర్ నెంబర్: 9-30-19/1, పితాని అప్పలస్వామి వీధి, కొత్తపేట, విజయవాడ -1
------ప్రతివాదులు

ఈ పై తెలిపిన వ్యాజ్యములో సదరు పై తెలిపిన కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఇందులోనే 3వ ప్రతివాది ది.26-2-2026న ఉదయం 10.30 గంటలకు స్వయముగా గాని, తన వకీలు ద్వారా గాని హాజరై తమ వాదనలను వినిపించుకొనగలరని, అట్లు కానీ యెడల తనను "ఎక్స్‌పార్టీ"గా సదరు కోర్టు వారు నిర్ణయించి తదుపరి నిర్ణయములు ప్రొసీడింగులను నడపగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**వాయిదా తేదీ : 26-02-2026**

ఇట్లు
**కామినేని బావ నారాయణ**
**తాడి బోయిన శ్రీనివాసరావు**
న్యాయవాదులు, కె.తాడేపల్లి,
విజయవాడ రూరల్ మండలం


# మున్సిపల్ కార్యాలయాల్లో ఏసీబీ పంజా

## చింతల్ తర్వాత దుండిగల్‌లో దాడుల కలకలం!

- డెడ్లీ కాంబినేషన్: మంగళవారం చింతల్.. బుధవారం దుండిగల్.
- డీసీ చాంబర్ సీజ్.. టౌన్ ప్లానింగ్ విభాగమే టార్గెట్.
- ఏసీబీ భయంతో సామూహిక గైర్హాజరు.. విధులకు రాని ఆర్వో, మేనేజర్, బిల్ కలెక్టర్లు.










**మేడ్చల్ జిల్లా/దుండిగల్,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో ఏసీబీ దాడుల పరంపర కొనసాగు తోంది. మంగళవారం చింతల్ సర్కిల్‌లో టాక్స్ ఇన్స్పెక్టర్ వాహిద్ పట్టుబడిన ఘటన మరువకముందే, బుధవారం మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు విరుచుకు పడ్డారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీగా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో అధికారులు సోదాలు నిర్వహించారు.

**చాంబర్లు లాక్.. బయటకు వెళ్లేందుకు నో ఎంట్రీ!..** బుధవారం ఉదయం నుండి డీఎస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో ఏసీబీ బృందం మెరుపు దాడి చేసింది. డిప్యూటీ కమిషనర్ చాంబర్‌తో పాటు టౌన్ ప్లానింగ్ విభాగాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. లోపల ఉన్న సిబ్బంది బయటకు వెళ్లకుండా, బయటి వారు లోపలికి రాకుండా డిప్యూటీ కమిషనర్ చాంబర్లను లాక్ చేసి సోదాలు కొనసాగించారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో ఫైళ్ల కదలికలు, నగదు లావాదేవీలపై అధికారులు ఆరా తీశారు.

**ఏసీబీ వస్తోందని ముందే తెలుసా? సామూహిక గైర్హాజరు!..** చింతల్ సర్కిల్‌లో జరిగిన దాడితో అలర్ట్ అయిన దుండిగల్ సిబ్బంది.. తమపై కూడా దాడులు జరిగే అవకాశం ఉందని ముందే ఊహించినట్లు కనిపిస్తోంది. అందుకే కాబోలు, కీలక విభాగాలకు చెందిన అధికారులు సామూహికంగా విధులకు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది.

**ఎవరెవరు గైర్హాజరు?:** రెవెన్యూ ఆఫీసర్, శానిటేషన్ సిబ్బంది, మేనేజర్, ఇద్దరు చైన్ మెన్లు, బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్స్పెక్టర్లు కార్యాలయానికి రాకుండా జారుకొని వారి ఫోన్లు కూడా స్విచ్ ఆఫ్ చేసుకున్నారు.

**సంజన ఎక్కడ?:** టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సంజన ఉదయం నుండి అందుబాటులో లేకపోగా, సాయంత్రం 4 గంటల సమయంలో విచారణాధికారుల ముందుకు వచ్చినట్లు సమాచారం.

**వణుకుతున్న జీహెచ్ఎంసీ వర్గాలు..** ఏసీబీ అధికారులు వరుసగా రెండు రోజులు రెండు సర్కిళ్లపై దాడులు చేయడంతో కుత్బుల్లాపూర్ జోన్‌లోని ఇతర సర్కిళ్ల సిబ్బంది వణికిపోతున్నారు. ఏ నిమిషం ఎవరిపై వేటు పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని, ఇన్వెస్టిగేషన్ పూర్తయిన తర్వాత పూర్తి వివరాలను అధికారికంగా మీడియాకు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

# మోడీ తీరు దేశానికి అవమానకరం

• వ్యవసాయ, చేనేత రంగాలకు తీరని నష్టం • సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వెల్లడి




**కాకినాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** అమెరికా విధానాలకు, ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు వల్ల దేశంలోని వ్యవసాయ, చేనేత రంగం నాశనం అయిపోతుందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ విధానాలకు సాగిలపడి ప్రధాని మోడీ బానిసగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేసింది వాళ్లకు కోట్లాది రూపాయలను రుణాలు మాఫీ చేస్తుందన్నారు బ్యాంకులకు దారులలో 29 మంది ఉండగా వార్డుల 20 మంది గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారిని సుమారుగా వారికి 27 లక్షల కోట్ల రూపాయల రుణాలను ఎగ్గొట్టారన్నారు. వారిపై ఏటువంటి చర్యలు తీసుకోకుండా ఆ రుణాలను మాఫీ చేస్తుందన్నారు. ప్రపంచానికి కుదిపి వేసిన ఎప్సీన్ ఫైల్స్లో మోడీ పేరు రావడంతోనే ఆయన అమెరికాకు సాగిల పడి దేశ పరువు తీసారన్నారు. కార్పొరేట్ల మేలు కోసం అటవీ చట్టాలను మార్పు చేసి అడవి సంపదను వారికి దోచిపెడుతున్నా న్నారు. ఆదివాసికి చెందిన రాష్ట్రపతితో అటవీ చట్టాన్ని మార్పు చేసి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టి నక్సల్ పేరుతో గిరిజనులను చంపేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పార్టీలు బీజేపీతోనే ఉన్నాయని వీరి పోరాటం రాష్ట్రంలో కూటమి, వైసీపీలుగా ఉన్నా ఢిల్లీలో మాత్రం కలిసి ఉంటున్నారని చెప్పారు. బిల్ గేట్స్ను తీసుకువచ్చి అమరావతిలో అరటి తోటలను చూపించిన సీఎం చంద్రబాబు కేంద్రంలో వ్యవసాయ రంగానికి మోసం చేస్తున్న మోడీని మాత్రం నిలవరించడంలో భయపడుతున్నట్లు చెప్పారు. వ్యవసాయ భూములను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారని ఇలా కార్పొరేట్లకు ఊడిగం చేయడంలో మోడీ, బాబు పోటీ పడుతున్నారని నారాయణ ఎద్దేవా చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఆయా నాయకులకు బానిసలుగా ఉండొద్దని సూచించారు. నాయకుల మాట విని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి నేటికీ కూడా శిక్షను ఎదుర్కొంటున్నారని అందువల్ల ఆ అధికారులు స్వతంత్రంగా వ్యవహరించాలని నారాయణ కోరారు. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారాల్లో బాధ్యులైన వారిని శిక్షించి కోట్లాది రూపాయలు చేతులు మారిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలపై పోరాటం చేసి సీపీఐని బలోపేతం చేస్తామని నారాయణ చెప్పారు. దేశానికి చెందిన గాంధీ, నెహ్రూల పేరులను తొలగింపు చేసి వారి స్థానంలో వాజ్పేయి విగ్రహాన్ని పలు చోట్ల ఏర్పాటు చేయడం పట్ల ఖండించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ వాజ్పేయిలు దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనలేదన్నారు. ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి రాష్ట్రాలకు ఆ పథకాన్ని గుదిబండగా మార్చారని చెప్పారు. అసలే ఆర్థిక లోటుతో ఉన్న ఈ పథకం అమలు చేయడం రాష్ట్రానికి తీవ్ర నష్టమని చంద్రబాబు చెప్పే స్థాయిలో లేకపోవడం విచారకరమని నారాయణ అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు తాటిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

**యానాం ఎమ్మెల్యే అవినీతిపరుడిగా మారాడు..** పుదుచ్చేరి రాష్ట్రంలోని యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ బీజేపీ పంచన చేరి అత్యంత అవినీతిపరుడుగా మారాడని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. విలేకర్ల సమావేశంలో నారాయణ ఇలా స్పందించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన గొల్లపల్లి శ్రీనివాస అశోక్ కొద్దిరోజుల తర్వాత బీజేపీ పంచన చేరి అత్యంత అవినీతిపరుడుగా మారారన్నారు. ఆ ఎన్నికల్లో అశోక్ తరుపున తాను ప్రచారం చేశానని చాలా మంది అశోక్ ప్రచారానికి రావద్దని వారించిన తాను వచ్చి గెలుపులో కీలక పాత్ర పోషించానన్నారు. ఈసారి అశోక్ పోటీ చేస్తే అతని ఓటమికి ప్రచారం చేస్తానని నారాయణ పేర్కొన్నారు.

## వికసిత భారత్ అంటే ఇదేనా?

• "మెమొరీజ్ ప్రీమియర్ లిక్కర్ మాల్"ను సందర్శించిన నారాయణ



**కాకినాడ, ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** కాకినాడ మెయిన్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన మెమోరీజ్ లిక్కర్ మాల్, అక్కడ ఏర్పాటు చేసిన నూతన రెస్టారెంట్ను సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ సందర్శించారు. కాకినాడ నగరంలో పబ్ కల్చర్ ఏర్పాటుకు దోహదపడుతుందన్నారు. దీనివల్ల యువత పెడదోవ పడుతుందని అటువంటి విధానాన్ని పబ్ కల్చర్ విధానం పెడితే అడ్డుకుంటామని నిర్వాహకులను నారాయణ చెప్పారు. వికసిత భారత్ అంటే ఇదేనని నారాయణ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తాము ఇందులో పబ్ వంటివి ఏర్పాటు చేయమని కింద అంతస్తులో ప్రభుత్వం ధరలతో విక్రయించే మద్యం దుకాణం, పై రెండు అంతస్తుల్లో రెస్టారెంట్లను మాత్రం నిర్వహిస్తున్నామని బదులిచ్చారు. డిపాజిట్, అడ్వాన్స్, అద్దె భారీగా పెరిగిపోవడంతో తమకు ఈ వ్యాపారంలో లాభాలు లేవని నారాయణతో వారు చెప్పారు. ప్రభుత్వ నిబంధన అనుసరించాలని అలా కాకుండా పబ్ తరహా కార్యకలాపాలు నిర్వహిస్తే అడ్డుకుంటామని సీపీఐ మహిళా నేతలు నిర్వాహకులను హెచ్చరించారు.

## నేడు పింఛన్దారులైన అక్కడ అడుగు పెట్టినప్పుడు యువ రక్తం ఆలోచనలే!



**విస్సన్నపేట,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** స్థానిక కావలి శంకరా రావు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 19 81- 82 సంవత్సరం( 45 సంవత్సరాల క్రితం) పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఐదవ అపూర్వ ఆత్మీయ సమ్మేళన సంబరాల కార్యక్రమానికి సిద్ధమవుతున్న తరుణంలో కొందరు బుధవారం మధ్యాహ్నం హై స్కూల్ కు హాజరు కావడం జరిగింది. ఎనిమిదవ తేదీన కే పి ఆర్ కన్వర్షన్ హాల్ నందు జరుగు ఈ కార్యక్రమానికి అందరూ సిద్ధమవుతున్న వేళ హై స్కూల్ నందు హాజరైన అలనాటి విద్యార్థులు నేడు పింఛన్ పొందుతున్న తరుణంలో నాటి యువ రక్తం ఆలోచనలను ఆనాటి తరగతి గది ముచ్చట్లను గుర్తు గుర్తు చేసుకున్నారు . ఏది ఏమైనా తాము చదువుకున్న హై స్కూల్ కు వచ్చిన సమయంలో గత స్మృతులు గుర్తుకు రావటం సహజమే కదా అని సర్వత్రా అనుకుంటున్నారు. హై స్కూల్ హెచ్ఎం 1989 సంవత్సరం పూర్వ విద్యార్థిని రంగా శోభారాణి వారిని సాదరంగా ఆహ్వానించడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి



**తిరువూరు టౌన్ (ఎన్టీఆర్ జిల్లా),ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** ఇంగ్లీష్ ను ఒక సబ్జెక్టు మాదిరిగా గాకుండా సహజంగా, భయం లేకుండా నేర్చుకోవాలని జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆంగ్ల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్ తెలిపారు. బుధవారం భాషా వారోత్సవాలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంగ్లీష్ భాష నేర్చుకునే క్రమంలో కొన్ని తప్పులు దొర్లటం సహజమని, వ్యాకరణంలో ప్రాథమిక అంశాలపై అవగాహన పెంచుకుంటే భాష పై పట్టు వస్తుందని తెలిపారు. అనంతరం తాను రాసిన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. మృదుల, ఆంగ్ల ఉపాధ్యాయ సిబ్బంది కె. లావణ్య, సి హెచ్. జయశ్రీ, ఎన్. గీత, సమతా కన్వీనర్ ఎస్. ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు

• న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలంటూ సిబ్బంది నినాదాలు



**జి.కొండూరు,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** తమ దీర్ఘ కాళిక న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ది.వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలకు దిగారు.ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్ వద్ద మైలవరం నియోజకవర్గంలోని 24 సహకార సంఘాల ఉద్యోగులు తమ డిమాండ్లు పరిష్కరించాలని దీక్ష చేపట్టారు. ప్రభుత్వంపై ఎటువంటి భారం పడని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఉద్యోగులు నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జి.ఒ. నంబర్ 36 అమలు చేయాలనీ, 2019 తరువాత జాయిన్ ఐన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, డ్యూ టూ పద్దులను రద్దు చేయాల ని, గ్రాట్యుటీ చట్ట ప్రకారం అమలు చేయాలని, అలాగే 2014' 2019 వేతన సవరణ చట్టం అమలు చేయాలని,ఆరోగ్య భీమా మరియు టర్మ్ ఇన్సూరెన్సు అమలు చేయాలని డిమాండ్స్ చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే సంఘా లలో సేవలు నిలిపివేస్తామని హెచ్చరించారు.

## కాకినాడ హోప్ ఐలాండ్ జీవవైవిద్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షించాలి

• హోప్ ఐలాండ్ లో రాకెట్ కేంద్ర ఏర్పాటును విరమించాలి






**కాకినాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** కాకినాడ హోప్ ఐలాండ్ లో రాకెట్ కేంద్ర ఏర్పాటు పరిశీలించేందుకు ఇస్రో శాస్త్రవేత్తల బృందం ఈరోజు నుండి మూడు రోజులు పాటు పర్యటన చేయనుందని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న నేపథ్యంలో తీవ్ర ఆందోళనకు గురయ్యామని సామాజికవేత్త రంబాల సతీష్ మీడియాకు తెలిపారు. ఇప్పటికే కాకినాడ తీరం గత 20 సంవత్సరాలుగా పరిశ్రమల కాలుష్యం వలన జీవవైవిద్యాన్ని కోల్పోయిందని కోస్తా పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని మిగులుతుందని గుర్తు చేస్తూ, ఈ నేపథ్యంలో కాకినాడ హోప్ ఐలాండ్ లో ఎన్నో సముద్ర జీవులు దానిపై ఆధారపడి జీవిస్తున్నా యని అక్కడ గనుక రాకెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఆ వ్యర్థాలు, విషవాయువులకు అక్కడ సముద్ర పర్యావరణం పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందని ఇదే గనక జరిగితే ఆ ప్రభావం రానున్న రోజుల్లో మనుషులపై కూడా పడుతుందని తెలిపారు. జీవించే హక్కు కేవలం మనుషులకు మాత్రమే కాదని అన్ని జీవరాసులకు హక్కు ఉందని ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేసి అనంతరం జిల్లా కలెక్టరు కార్యాలయంలో వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టరు అపూర్వ భరత్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో వి.మంగ, శ్రీను,రమ్య, వరలక్ష్మి ,మహాలక్ష్మి, చిరంజీవి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పేరుతో అదనపు వసూళ్లు చేస్తే సహించేది లేదు

- మాజీ శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ



**కాకినాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందాల్సిన పేద ప్రజల నుండి కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు అదనపు వసూళ్లకు పాల్పడటంపై రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాకినాడలోని మెడికోవర్ వంటి ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ లబ్ధిదారుల నుండి నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆసుపత్రులు అదనపు వసూళ్లకు అలవాటు పడ్డాయని, అదే ధోరణిని ఇప్పుడు కూడా కొనసాగించాలని చూడటం దురదృష్టకరమని విమర్శించారు. పేదవాడి రక్తాన్ని పిండే ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్యం కోసం 4200 కోట్ల రూపాయల భారీ నిధులను కేటాయించి, ఆరోగ్యశ్రీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం ఆసుపత్రులకు సకాలంలో నిధులు విడుదల చేస్తూ అండగా ఉంటుంటే, ఆసుపత్రులు మాత్రం పేదల దగ్గర వసూళ్లకు పాల్పడటం దారుణమన్నారు.పేదవాడి ఆరోగ్యమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుంటే, కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు కోట్ల రూపాయల అదనపు వసూళ్లకు పాల్పడుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. నిబంధనలు అతిక్రమించి పేదలను ఇబ్బంది పెట్టే ఆసుపత్రులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని వర్మ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తూనే, ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా పేదవాడికి నాణ్యమైన వైద్యం అందాలన్నదే చంద్రబాబు ఆశయమని, దానికి గండికొట్టే వారు ఎవరైనా సరే విడిచిపెట్టబోమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మచిలీపట్నంలో శుభకర ఆయుర్వేద సేవలు

- 18 ఏళ్లుగా ప్రజలకు నిస్వార్థ వైద్యం: రంగనాథ్



**మచిలీపట్నం,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** మచిలీపట్నంలో ఆయుర్వేద వైద్య సేవలకు విశేష స్పందన లభిస్తోందని శుభకర ఆయుర్వేద వైద్యశాల వైద్యుడు రంగనాథ్ తెలిపారు. గత 18 సంవత్సరాలుగా నిరంతరంగా ప్రజలకు సేవలందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రాచీన భారతీయ వైద్య విధానమైన ఆయుర్వేదాన్ని ఆధునిక చికిత్సా సదుపాయాలతో కలిపి ప్రజలకు చేరువ చేయడం తమ లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా కేరళ తరహా పంచకర్మ చికిత్సలు, క్షారసూత్ర విధానం ద్వారా మూలవ్యాధి నివారణ, జలూక చికిత్స ద్వారా రక్తశుద్ధి, శిరోధార ద్వారా మానసిక ఒత్తిడి తగ్గింపు వంటి ప్రత్యేక చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. దీర్ఘకాలిక నొప్పులు, సంధివాతం, చర్మవ్యాధులు, జీర్ణ సంబంధ సమస్యలకు సహజసిద్ధమైన మందులతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామన్నారు. అవసరమైన అన్ని ఆయుర్వేద ఔషధాలను స్థానికంగానే అందుబాటులో ఉంచి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందించడం తమ ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఇకపై కూడా ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## ఘంటసాల పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్

• గాడ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికిన ఘంటసాల పోలీస్ సిబ్బంది.





**ఘంటసాల/అవనిగడ్డ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** ఘంటసాల పోలీస్ స్టేషన్ వార్షిక తనఖీల్లో బాగంగా ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ పి.విద్యా సాగర్ నాయుడు పూలమొక్క ఇచ్చి స్వాగతం పలుకగా హెడ్ కానిస్టేబుల్ వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘంటసాల పోలీస్ స్టేషన్ సిబ్బంది గార్డ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికారు. అలాగే ఘంటసాల స్టేషన్ కు వచ్చిన ఐజీ అశోక్ కుమార్ ను తహసీల్దార్ బి.విజయ కుమార్, ఎంపీడీఓ డి.సుబ్బారావు మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఐజీ అశోక్ కుమార్ మొక్కలు నాటారు. ముందుగా ఘంటసాల పోలీస్ స్టేషన్కు వచ్చిన ఎస్పీ విద్యా సాగర్ నాయుడుకు చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ చందన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీస్పీ రాజా, చల్లపల్లి, అవనిగడ్డ సీఐలు కె.ఈశ్వరరావు, జి.యువ కుమార్, ఎస్బి సీఐ సత్య కిషోర్, ఘంటసాల, మోపిదేవి ఎస్ఐ వేమన చందన, పి.గౌతమ్ కుమార్, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రామకృష్ణ పరమహంస జయంతి



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** మానవసేవ ద్వారానే మాధవ సేవ లభిస్తుందని తాను నమ్మి ఆచరించి చూపించిన గొప్ప ఆధ్యాత్మిక వేత్తే రామకృష్ణ పరమహంస అని మద్దాయి కుంట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు విద్యార్థులకు వివరించారు. గొప్ప ఆధ్యాత్మికవేత్త కాళీమాత భక్తుడుగా స్వామి వివేకానంద కి గొప్ప గురువుగా వ్యవహరించిన సేవా తత్పరుడు. కలకత్తాలో జన్మించి భారతదేశమంతా తన అద్వైత సిద్ధాంతం ద్వారా దేవుడు ఒక్కడే నని, అన్ని మతాల సారం ఒక్కటేనని ఇతరులకు సేవ చేయటం ద్వారానే దైవత్వం లభిస్తుందని తెలియజేసిన వ్యక్తి రామకృష్ణ పరమహంస అని నేటి విద్యార్థులందరూ సేవాభావాన్ని ఆయన జీవిత చరిత్ర నుంచి అలవర్చుకోవాలని భాస్కర్ రావు సూచించారు.

## మెమోరీజ్ రెస్టారెంట్'ను ఆదరించండి

- ఎంపీ హరీష్ బాలయోగి



**కాకినాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** కాకినాడ మెయిన్ రోడ్లో నూతనంగా ప్రారంభమైన ' మెమోరీజ్ రెస్టారెంట్'ను ఆదరించి ప్రోత్సహించాలని అమలాపురం పార్లమెంటు సభ్యుడు గంటి హరీష్ మాధుర్ బాలయోగి సూచించారు. మిత్రులందరు కలిసి నూతనంగా ఈ వ్యాపారాన్ని ప్రారంభించారని ఆ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. బుధవారం మెయిన్ రోడ్ అపోలో ఆసుపత్రి సమీపంలో మెమోరీజ్ రెస్టారెంట్'ను బాలయోగి ప్రారంభించి రుచులను ఆస్వాదించారు. హైదరాబాద్ తరహాలో ఇక్కడ ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మొదటి అంతస్తులో మద్యం దుకాణం ఉన్నా ఫ్యామిలీలకు ఎటువంటి ఆటంకం లేకుండా రెస్టారెంట్ పలు జాగ్రత్తలతో నిర్వహించాలని సూచించారు. త్వరలోనే విజయవాడలో ఈ తరహా రెస్టారెంట్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి, పృథ్వీరాజ్, బెజవాడ బేబక్క, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత దత్తుడు జ్ఞాపకార్థం మండల ప్రజలకు ఫ్రీజర్ బాక్స్ అంకితం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన దివంగత ఆర్యవైశ్య ప్రముఖులు గంధం వెంకట నాగ సుబ్రహ్మణ్యం అలియాస్ దత్తుడు శివ ఐక్యం చెందడంతో ఆయన జ్ఞాపకార్థం అల్లుళ్లు ఫ్రీజర్ బాక్స్ ను 108 మండల కార్యాలయంలో ఉచిత సేవల కొరకు అందుబాటులో ఉంచామని అల్లుళ్ళు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ వెంకట గురునాథరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, నాగు బండి రాఘవేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ తండ్రి చంద్రశేఖర్ రావు భౌతిక కాయానికి వైయస్ జగన్ నివాళి

**విజయవాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ తండ్రి తలశిల చంద్రశేఖర్ రావు (88) మరణం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ గొల్లపూడిలోని తలశిల రఘురామ్ నివాసానికి వెళ్లి చంద్రశేఖర్ రావు భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. చంద్రశేఖర్ రావు మరణం తలశిల రఘురామ్ కి, కుటుంబ సభ్యులకు తీరని లోటని తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన మహిళా పారిశ్రామికవేత్తల చేనేత హస్త ఉత్పత్తుల మేళ







**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామంలో మహిళా పారిశ్రామిక వేత్తల చేనేత--హస్తకళ ఉత్పత్తుల మేళా బుధవారంతో ముగిసింది .తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, సావిత్రిబాయి ఉమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీమతి బెల్లం మాధవి నేతృత్వంలో నిర్వహించారు .ముగింపు కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళా వ్యాపారులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## రాబోవు జి.హెచ్.ఎం.సి. ఎన్నికల్లో బా.రా.స. దే విజయం

● చిర్రా రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు శేరిలింగంపల్లి యువనేత చిర్రా రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో ఆయనను కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని పూరి తీరంలో ఏర్పాటు చేసిన సైకత శిల్పం వీడియోను కేసీఆర్‌కు చూపించారు.శిల్పం బాగుందని కేసీఆర్ ప్రశంసిస్తూ రవీందర్ యాదవ్‌ను అభినందించారు.అనంతరం సైకత శిల్పంతో కూడిన చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నందుకు రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ మెచ్చుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టీ.రామారావు మార్గదర్శకత్వంలో హైదరాబాద్‌లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి.



**ఎల్బీనగర్/ వార్తప్రభ (ఫిబ్రవరి 18):** ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ/ఎస్టీ అఘాయిత్య బాధితులకు 89 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ.

**ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 18):** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలోని మల్కాజ్గిరి కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ/ఎస్టి అఘాయిత్యాల బాధితులకు 89 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించగా, తెలంగాణ ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పోలీస్ కమిషనర్ కె. అవినాష్ మోహంతి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు.2014 నుంచి 2025 మధ్య నమోదైన అత్యాచారం, హత్య వంటి 235 కేసులను పరిశీలించి అత్యంత బాధిత కుటుంబాలను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించారు. గత జూలై 2025లో 65 మందికి ఇళ్లు అందజేయగా, ఇది రెండో దశగా చేపట్టిన పంపిణీ కార్యక్రమం.బాధితులకు గృహ వసతి కల్పించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించి, గౌరవప్రదమైన జీవనం సాగించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. మిగిలిన అర్హులైన బాధితులకు కూడా సహాయం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ రాజ్యంలో గరీబోళ్లందరికి.... ఇందిరమ్మ ఇండ్లు.

● మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్.



**జవహర్ నగర్ ఫిబ్రవరి 18: (వార్తా ప్రభ)** తెలంగాణలోని ఇందిరమ్మ రాజ్యంలో గరీబోళ్లందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని వేగవంతం చేశారని జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ ఐదవ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన ధనలక్ష్మి చంద్రమౌళి దంపతులకు ఇటీవలే "ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం" మంజూరవగా లబ్ధిదారులు ధనలక్ష్మి చంద్రమౌళి దంపతులు బుధవారం ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, ప్రగతి పదం... జనహితం... మన తెలంగాణ... ప్రజా ప్రభుత్వమని అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు దక్కాలనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రిబ్బన్ కట్ చేసి అనంతరం నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్, రాజ్ కుమార్ గౌడ్, పలాస కిరణ్ కుమార్, వెంకటేష్ గౌడ్, రాజు యాదవ్, చింతల శ్రీనివాస్, గండి సునీత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే విద్వేష సంస్కృతి దేశ భద్రతకు, ఐక్యతకు ప్రమాదం

- ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా
- దేవేందర్ నగర్ లో కోవా-బన్ను వివాదంపై జరిగిన వివిధ రాజకీయ, పార్టీల ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం.



**జవహర్ నగర్, ఫిబ్రవరి 18:(వార్తా ప్రభ)** ఇటీవల మేడారం సమ్మక్క, సారక్క జాతరలో చోటుచేసుకున్న కోవా-బన్ను వివాదం లాంటి ఘటనలు, ప్రచారాలు భారతదేశ ఐక్యతకు, భద్రతకు ప్రమాదం అని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా స్పష్టం చేశారు. 2026, ఫిబ్రవరి-18, బుధవారం రోజు, కాప్రా, జవహర్ నగర్ జీహెచ్ఎంసి, చెన్నాపురం-దేవేందర్ నగర్ లో వివిధ ప్రజాసంఘాలు, పార్టీలకు చెందిన నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం ముస్లిం కమిటీ కార్యదర్శి టి.కాలేషా అధ్యక్షతన జరిగింది. తమ సామాజిక భాద్యతను విస్మరించి, భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాచి, ప్రజాస్వామ్యాన్ని, విలువలను అపహాస్యం చేసేలా ప్రవర్తించిన చెస్కా, మస్కా మీడియా ప్రచారాలపై, వారి వ్యవహారాలపై పోలీసు అధికారులు, పాలకులు, కఠినంగా వ్యవహరించాలని, లేని యెడల ఇదే సంస్కృతిని దేశవ్యాప్తంగా అమలు చేసే ప్రమాదం ఉందని రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన పార్టీ, ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. కర్నూలు జిల్లా, నంద్యాలకు చెందిన షేక్ షావలి, జావేద్ పొట్టపట్టుకొని మేడారం జాతరలో పాలకోవా-బన్నులతో చిన్న వ్యాపారం సాగిస్తున్న వారిపై తేజశ్వీని లాంటి చెస్కా, మస్కా మీడియా ప్రేరేపించే మత, ప్రాంతీయతత్వాలను ముక్త కంఠంతో ఖండించారు. పేరును బట్టి మతం, ప్రాంతం బట్టి విద్వేషం, కులం బట్టి, ఉన్మాద చర్యలకు పాల్పడే ఇలాంటి వారందరు కూడ చేపట్టే చర్యలు, ప్రచారాలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవల్సి వస్తుందని మండిపడ్డారు. అన్నివర్గాల, మతాల ప్రజల ప్రయోజనాలను, వారి హక్కులను పరిరక్షించే రాజ్యాంగ గ్రంథం పట్ల విశ్వాసం లేకపోయిన ఫర్వాలేదని, కానీ సోదర తత్వాన్ని ధ్వంసం చేసే విషపూరిత ప్రచారాలు చేసేవారు ఉగ్రవాదులతో సమానం అని అన్నారు. పని గట్టుకొని మీడియాపై, పాత్రీకేయులపై గౌరవ, మర్యాదలకు భంగం కలిగించేలా ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారి పట్ల అసలైన మీడియా మిత్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈపై కార్యక్రమంలో జవహర్ నగర్, బీఎస్పీ పార్టీ అధ్యక్షులు, కలకోట ప్రభాకర్, అభ్యుదయ రచయిత షేక్ మీరా, ఏ ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు వై మల్లేష్,ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ఆప్ తెలంగాణ ఫౌండర్ మహమ్మద్ మోయుద్దిన్, కమిటీ సభ్యులు మహమ్మద్ సోహెల్, మహమ్మద్ గౌస్ బాబా, సయ్యద్ ముబాషీర్ అలియాస్ అబ్బు, మహమ్మద్ వహీద్, సయ్యద్ సయ్యద్, ఎండి అలీ,...తదితరులు పాల్గొన్నారు.

## సూరారం వారాంతపు సంత తరలింపు: ట్రాఫిక్ సీఐ నర్సింహారావుకు సన్మానం

● తిరుమల కాలనీకి మారిన సంత.. వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు చెక్. ● పర్యావరణ ప్రేమికుడు కొల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు. ● ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కలిసి పని చేద్దామని పోలీసుల పిలుపు.



**కుత్బుల్లాపూర్/సూరారం, ఫిబ్రవరి 18, (వార్తాప్రభ) :** సూరారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రతి వారం జరిగే వారాంతపు సంత కారణంగా ఎదురవుతున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వందలాది వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ట్రాఫిక్ ఏసిపి వెంకటరెడ్డి, సూరారం ట్రాఫిక్ సీఐ నర్సింహారావు ఈ సమస్యపై చర్చించి, సంతను పక్కనే ఉన్న తిరుమల కాలనీకి మార్చారు. ఈ నిర్ణయం పట్ల వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఘనంగా సన్మానం - పర్యావరణ పరిరక్షణపై చర్చ** సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు గాను పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త కొల రవీందర్ ముదిరాజ్, సీఐ నర్సింహారావును శాలువా మరియు పూలమొక్కతో సన్మానించారు.

**మరో సమస్యపై విన్నపం:** సాయిబాబా నగర్ కాలనీలో కూడా ప్రతి వారం ఇటువంటి ట్రాఫిక్ సమస్యే తలెత్తుతోందని, దానికి కూడా పరిష్కారం చూపాలని రవీందర్ ముదిరాజ్ ఈ సందర్భంగా సీఐని కోరారు.

**ప్లాస్టిక్ నియంత్రణ:** వారాంతపు సంతల్లో వ్యాపారస్తులు, వినియోగదారులు నాణ్యమైన ప్లాస్టిక్ కవర్లను వాడేలా మైక్ ద్వారా అవగాహన కల్పించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడంలో పోలీసుల సహకారం ఉండాలని విన్నవించారు.

**బాధ్యతగా ఉందాం: సీఐ నర్సింహారావు** ఈ సందర్భంగా సీఐ నర్సింహారావు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడటం, ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేనిదే వాహనాలు నడపరాదని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, వేణు, కృష్ణ మరియు విక్కీ పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప పార్కుపై అధికారుల 'తుతూ మంత్రం' సేవలు!

● వార్తలకు స్పందించి రెండంటే రెండు రోజులే పని.. మళ్లీ పెండింగ్‌లో పార్కు పనులు.
'● జేసీబి లేదు' అంటూ డి.ఇ వింత సమాధానం.. విస్మయం చెందుతున్న స్థానికులు.
● జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంపై మండిపడుతున్న రాజీవ్ గృహకల్ప వాసులు.



**కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 18, (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారంలో జీహెచ్ఎంసీ అధికారుల తీరు 'ముందు వెనుక.. వెనుక ముందు' అన్నట్లుగా ఉంది. చింతల్ సర్కిల్ జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలోని పార్కు దుస్థితిపై ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన అధికారులు, కేవలం రెండంటే రెండు రోజులు పని చేసి.. మళ్లీ పనులను గాలికి వదిలేశారు. అధికారుల ఈ 'తుతూ మంత్రం' చర్యలపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల సమాధానం ఆశ్చర్యకరం** పార్కు అభివృద్ధి పనులు ఎందుకు ఆగిపోయాయని స్థానికులు, పత్రికా ప్రతినిధులు ప్రశ్నిస్తే.. సంబంధిత డి.ఇ స్థాయి అధికారి ఇచ్చిన సమాధానం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. "మా దగ్గర ప్రస్తుతం జేసీబీ లేదు.. అందుకే పనులు ఆపేశాం" అని ఆ అధికారి అత్యంత బాధ్యతారాహిత్యంగా సమాధానం చెప్పడం గమనార్హం. వేల కోట్ల బడ్జెట్ ఉన్న జీహెచ్ఎంసీలో ఒక పార్కు పనుల కోసం జేసీబీ లేదని చెప్పడం అధికారుల అసమర్థతకు నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.

**నిధుల గోల్‌మాల్?** వార్త వచ్చినప్పుడు హడావుడి చేసి, ఆ తర్వాత మౌనంగా ఉండటం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జేసీబీ రావడం లేదని సాకులు చెబుతూ కాలయాపన చేయడం వల్ల పార్కు మళ్లీ పిచ్చిమొక్కలతో, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోనల్ కమిషనర్ స్పందించి, జేసీబీ లేదని సాకులు చెబుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, రాజీవ్ గృహకల్ప పార్కు పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# వార్తా ప్రభ

# హైదరాబాద్

## తలకొండపల్లి మరియు కడ్తాల్ పరిధిలో రూ.1.18 కోట్లతో 1కేవి ఫీడర్ల ఏర్పాటు.

ముఖ్యఅతిథిగా హాజరైన కశిరెడ్డి నారాయణరెడ్డి.



**ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 18):** కడ్తాల మరియు తలకొండపల్లి మండల పరిధిలోగల కర్కలపాడు, రావిచేడు, వెలిజాల, గట్టుఇప్పలపల్లి పరిధిలోని సబ్‌స్టేషన్లలో 11కేవి ఫీడర్లను రూ. 1.18 కోట్లతో ఏర్పాటు చేశారు. ఈ 4 ఫీడర్లలో విద్యుత్ హెచ్చుతగ్గులను నియంత్రించి, పరిసర గ్రామాలకు స్థిరమైన విద్యుత్ సరఫరా అందించనున్నాయి.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై బ్రేకర్ ఆన్ చేసి ఫీడర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయండి

కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడలో రూ.48 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ వాసులు,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అధికారుల పర్యవేక్షణలో వేగంగా పూర్తి చేయాలని సూచించారు.గచ్చిబౌలి డివిజన్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని,భవిష్యత్తులో మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నిఖిల్, డివిజన్ అధ్యక్షులు శివ సింగ్,నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత తోనే ప్రశాంతత

రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది. శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో శ్రీ షిర్డీ సాయినాథ,మార్కండేయ స్వామి,సంతాన నాగదేవత అమ్మవారి ప్రతిష్ఠాపన శాస్త్రోక్తంగా నిర్వహించారు.శేరిలింగంపల్లి మాజీకార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్వంత ఖర్చులతో నిర్మించిన ఈ ఆలయంలో తొలి రోజు కార్యక్రమాల్లో గణపతి పూజ,గోపూజ,వేద పఠనం, అఖండ దీపారాధన,అగ్ని ప్రతిష్ఠ తదితర పూజలు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత లభిస్తుందని,ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈరోజు ఎల్బీనగర్,కొత్తపేట్,లక్ష్మీనగర్ ఫీడర్లలో పవర్ కట్.

- డివిజనల్ ఇంజనీర్ ఫరహత్ అలీ.




**ఎల్బీనగర్ /వార్తప్రభ (ఫిబ్రవరి 18):** సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో 11కేవి లైన్ మెయింటెనెన్స్ పనుల కారణంగా ఇవాళ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డివిజనల్ ఇంజనీర్ ఫరహత్ ఆలీ తెలిపారు.ఉదయం.11 నుంచి మధ్యాహ్నం 2 వరకు ఎల్బీనగర్,కొత్తపేట్,లక్ష్మీనగర్ ఫీడర్ల పరిధిలోని సరస్వతి నగర్, చింతలకుంట,సూర్యోదయ కాలనీ, కొత్తపేట్, ఎస్ఆర్.ఎల్ కాలనీ,నాగేశ్వరరావు కాలనీ,సత్యనగర్,గౌడ్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.వినియోగదారులు సహకరించాలని డిఇ కోరారు.

# ఎడిటోరియల్

## డిప్యూటీ సీఎంలు-వెయిట్ చేయాల్సిందేనా ?

ఉప ముఖ్యమంత్రి అన్న పదవి రాజ్యాంగంలో అయితే ఎక్కడా లేదు. మంత్రిగానే వారు ప్రమాణం చేస్తారు ఆ మీదట వారికి ఉప ముఖ్యమంత్రి అన్న హోదాని సీఎం ఇస్తారు. అది రాజకీయంగా చేసుకున్న వెసులుబాటుగా చెబుతారు. వారి డిజిగ్నేషన్ లో ముఖ్యమంత్రి అన్న పేరు ఉంది కాబట్టి వారితో పాటు క్యాడర్ సైతం సంతోషించి సంతృప్తి వ్యక్తం చేసేందుకు ఇదొక సాధనంగా ఉంటోంది. అయితే ఉప ముఖ్యమంత్రి పదవిని ఆరవ వేలుగా చెబుతారు. వారికి ఆర్థికపరమైన పవర్ ఉండదు, విధానపరమైన నిర్ణయాలు సీఎం తర్వాత తామే అని తీసుకునే వీలు ఉండదు, వారు సైతం ముఖ్యమంత్రి వద్ద మిగిలిన మంత్రుల మాదిరిగానే వ్యవహరించాల్సి ఉంటుంది.: గతంలో ఎక్కడో ఒకటీ అరా ఈ పదవులు ఉండేవి. ఇపుడు ఉప ముఖ్యమంత్రుల ట్రెండ్ అయితే అంతటా కొనసాగుతోంది. ఒక విధంగా ఈ పదవికి ఒక అందం ఆకర్షణ కూడా పెరిగింది అని అంటున్నారు. ఉప ముఖ్యమంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని కొన్ని చోట్ల అనుచరులు పొంగుతున్నారు అయితే వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమతో పాటు కలసి తీసుకుని వెళ్ళడానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వారు వ్యూహాత్మకంగా తీసుకుంటున్న నిర్ణయంగానే ఎక్కువ మంది భావిస్తున్నారు. దేశంలో చూస్తే ఏపీ తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో ఉప ముఖ్యమంత్రుల వ్యవస్థ ఉంది. పంజాబ్ లో ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించాలని ఆప్ ఆలోచిస్తోంది. ఇక డిప్యూటీ సీఎం అనగానే వారితో పాటు అనుచరులు అభిమానులకు కొత్త ఆలోచనలు పుడతాయి. ఇక మీడియా సైతం వారి మీద ప్రత్యేక ఫోకస్ పెట్టి కెలుకుతూ ఉంటుంది వారిలో లేని పోని ఆశలను కల్పిస్తూ ఉంటుంది. ఏపీలో ఉప ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్ ఉన్నారు ఆయన వరకూ ఇబ్బంది లేకుండానే పనిచేసుకునిపోతున్నారు. కానీ విపక్ష వైసీపీ మాత్రం పవన్ కి ప్రాధాన్యత లేదని అంటోంది. ఇక జనసేనలో కూడా తమకు తగిన అవకాశాలు దక్కడం లేదు అన్న అసంతృప్తి ఉంది అని అంటున్నారు. తెలంగాణాలో భట్టి విక్రమార్క అయితే ఒకింత అసంతృప్తిగా ఉన్నారని అని ప్రచారంలో ఉంది. సింగరేణి బొగ్గు గనుల టెండర్ విషయంలో వచ్చిన విమర్శల నేపథ్యంలో ఆయన కొంత ఆవేదనకు గురి అయ్యారని అంటున్నారు. అయితే కాంగ్రెస్ లో కలసి ముందుకు సాగుతున్నారు కానీ డిప్యూటీ అంటే సీఎం అయ్యే చాన్స్ ఉంది అన్న ప్రచారంతోనే చర్చ కొంత మేర సాగుతోంది అంటున్నారు. కర్ణాటకలో చూసుకుంటే డిప్యూటీ సీఎం గా ఉన్న డీకే శివకుమార్ కాబోయే సీఎం అని అనుచరులు అంటున్నారు. ఇక సీఎం గా ఉన్న సిద్ధరామయ్య వర్గం అయితే అయిదేళ్ళ సీఎం ఆయనే అని అంటోంది. దీంతో కుర్చీలాట అయితే అక్కడ మొదలైపోయింది. దాంతో ఎవరి ఎమ్మెల్యేలు ఎవరి బలాలు అంటూ లెక్క చూసుకుంటూ మోహరిస్తున్నారు అని అంటున్నారు. తమిళనాడులో తండ్రి స్టాలిన్ సీఎం కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ఉప ముఖ్యమంత్రి. సో ఇబ్బంది లేదు కానీ ఈసారి గెలిస్తే ఉదయనిధి సీఎం అంటేనే పార్టీలో తేడా వస్తుందని అంటున్న వారూ ఉన్నారు.మహారాష్ట్రలో సీఎం దేవేందర్ ఫడ్నవీస్ కి ఇద్దరు డిప్యూటీలు ఉన్నారు ఏక్ నాథ్ షిండే ఆ మధ్య దాకా అసంతృప్తిగా ఉన్నా ప్రస్తుతం సర్దుకుని పోతూంటే అజిత్ పవార్ బతికి ఉన్నపుడు కొంత గ్యాప్ మెయిన్ టెయిన్ చేశారు. కానీ ఆయన మరణం తర్వాత సతీమణి సునేత్రా పవార్ కి డిప్యూటీ సీఎం ఇచ్చారు కానీ సజావుగా ఎన్సీపీ బీజేపీ సాగుతాయన్న నమ్మకం కనబడడం లేదు అని అంటున్నారు. యూపీలో అదే తీరు సీఎం యోగి ఆదిత్య నాథ్ కి డిప్యూటీ సీఎం కి కొంత గ్యాప్ ఉందని అంటున్నారు. బీహార్ లో నితీష్ సీఎం గా ఉన్నా బీజేపీ కి చెందిన డిప్యూటీ సామ్రాట్ చౌదరి పవర్ ఫుల్ అని అంటున్నారు. దాంతో పార్టీల మధ్య అంతరం కనిపిస్తోందిట. ఏతా వాతా తేలేది ఏంటయ్యా అంటే డిప్యూటీలు సీఎం చెయిర్ వైపు చూడడం సహజం. కానీ ఇందులో ఏ కొద్ది మందో ఇంకా చెప్పాలంటే ఒకరిద్దరికి మాత్రమే ఆ చెయిర్ దక్కుతుంది. మిగిలిన వారు అంతా బ్యాడ్ టైం అనుకోవాల్సిందే అని అంటున్నారు ఇక డిప్యూటీలతో కొత్త రాజకీయ కేంద్రాలు ఏర్పడుతున్నాయని అంటున్న వారూ ఉన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో కెబిఎస్ విద్యార్థులు



**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రముఖ పరిశ్రమలు తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన తమ కళాశాల విద్యార్థులు 33 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కె.బి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన హెటిరో డ్రగ్స్ సంస్థ నిర్వహించిన ఎంపికల్లో ఎం.ఎస్ సి (కెమిస్ట్రీ) విద్యార్థులు 21 మంది రూ. 3 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు చెప్పారు. ప్లేస్ మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హైదరాబాదు, విశాఖపట్నం కేంద్రాలుగా పనిచేసే నోవోపార్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన పరీక్షల్లో ఎం.ఎస్ సి (కెమిస్ట్రీ) విద్యార్థులు 12 మంది రూ. 3 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కోర్సు పూర్తి చేసుకునే సమయంలోనే తమ విద్యార్థులకు ఉద్యోగాల కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. అసిస్టెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రమేష్, పి.జి.కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వేంకటేశ్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు కూడా విద్యార్థులను అభినందించారు.

# నగరాభివృద్ధిని అడ్డుకున్న వైసిపి కౌన్సిల్...త్వరలో పీడ విరగడ

- రాబోయే కొత్త కౌన్సిల్ తో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రామ్ వాటర్ సమస్యలకు పరిష్కారం : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- గురునానక్ కాలనీలో నూతన ఇన్‌ఫ్రారెడ్ రోడ్ రిపేరింగ్ మొబైల్ మిషన్ ప్రారంభం
- జెండా ఊపి మొబైల్ మిషన్ ను ప్రారంభించిన ఎంపీకేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ఐదు సంవత్సరాలుగా విజయవాడ నగర అభివృద్ధిని అడ్డుకున్నవి.ఎం.సి వైసిపి కౌన్సిల్ సమయం త్వరలో ముగియనుండటంతో నగరానికి పట్టిన చెద, పీడ విరగడ కానుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.నగర పాలక సంస్థకు కేంద్ర 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ ద్వారా రూ.1.48 కోట్ల వ్యయంతో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక ఇన్‌ఫ్రారెడ్ రోడ్ రిపేరింగ్ మొబైల్ మిషన్ ను బుధవారం గురునానక్ కాలనీలోని మెయిన్ రోడ్ లో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వి.ఎం.సి అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆ మొబైల్ మిషన్ పని తీరును గమనించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్‌క్యాప్ ద్వారా మంజూరైన ఈ మిషన్‌ను నగర రోడ్ల అభివృద్ధి, కాలుష్య నియంత్రణలో విస్తృతంగా వినియోగించనున్నట్లు తెలిపారు. ఇక నగరాభివృద్ధికి సంబంధించి ఏ ప్రతిపాదన వచ్చినా వైసిపి కౌన్సిల్ తిరస్కరిస్తోందన్నారు. గత ఐదేళ్లుగా వి.ఎం.సి కౌన్సిల్ లో టిడిపి నాయకులు, కార్పొరేటర్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రజలకు మేలు చేసే ప్రాజెక్టులు రాజకీయ కారణాలతో నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.600 కోట్ల నిధులు కేటాయిస్తే...ఆ ప్రతిపాదనను కూడా వైసిపి కౌన్సిల్ రిజెక్ట్ చేసిందన్నారు....నగర అభివృద్ధికి అడ్డుగా వున్న ఈ వైసిపి కౌన్సిల్ సమయం దగ్గర పడటంతో, త్వరలో రద్దు కానుందన్నారు. రాబోయే కొత్త కౌన్సిల్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రామ్ వాటర్ వ్యవస్థలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.విజయవాడను అమరావతి ప్రాంతంలో మోడల్ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.ఇక ఎన్‌క్యాప్ ద్వారా మంజూరైన ఇన్‌ఫ్రారెడ్ రోడ్ రిపేరింగ్ మొబైల్ మిషన్ ను నగర రోడ్ల అభివృద్ధి, కాలుష్య నియంత్రణలో విస్తృతంగా వినియోగించనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. నగరంలోని రోడ్లపై ఉన్న గుంతలు, ఎత్తుపల్లాలను అతి తక్కువ సమయంలో సరిచేసే సామర్థ్యం ఉండటం ఈ మిషన్ ప్రత్యేకత అని తెలిపారు. సాంప్రదాయ పద్ధతుల్లో తారు ను అధిక ఉష్ణోగ్రతకు కాల్చి రోడ్డు వేయాల్సి ఉండగా, ఈ ఇన్‌ఫ్రారెడ్ మిషన్‌లో అలాంటి కాలుష్యకర ప్రక్రియ అవసరం లేకుండా, పాత తారును అదే ఉష్ణోగ్రతలో రీసైక్లింగ్ చేసి కొత్త తారుతో సమానంగా ఉపయోగించుకోవచ్చునని, దీంతో 98 శాతం వరకు కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని తెలిపారు.. ప్రస్తుతం నగరానికి రూ.25 కోట్ల గ్రాంట్ మంజూరైనప్పటికీ, మొత్తం రూ.32 కోట్ల వరకు గ్రాంట్ కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయిలో రూ.32 కోట్ల గ్రాంట్‌కు అవసరమైన యంత్ర సామగ్రి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు అందుతుందని ఎన్‌క్యాప్ అధికారులు హామీ ఇచ్చినట్లు చెప్పారు.ఇలాంటి ఆధునిక యంత్రాలు మరిన్ని నగరానికి రావాలని, తద్వారా రోడ్ల పరిస్థితి మెరుగుపడి పారిశుద్ధ్యం, కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రీన్ డెవలప్‌మెంట్ మిషన్లను ప్రోత్సహిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా ఉపయోగించుకుని రాష్ట్ర ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు అమలు చేయడంలో అనుభవం కలిగిన నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అంటూ ప్రశంసించారు. ఎన్‌క్యాప్ ద్వారా రూ.1.48 కోట్ల విలువైన అత్యాధునిక పాత్‌హోల్ రిపేర్ మిషన్ వీఎంసీకి ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా నగరంలోని ఎక్కడైనా గుంతలు ఏర్పడితే, కేవలం ఒకరు లేదా ఇద్దరు సిబ్బందితోనే అతి తక్కువ సమయంలో గోతులను పూడ్చవచ్చని, ఇన్‌ఫ్రారెడ్ రేడియేషన్ టెక్నాలజీ ద్వారా ఎలాంటి పొల్యూషన్ లేకుండా రోడ్ల మరమ్మత్తులు చేయవచ్చని వివరించారు. ఈ విధానం పూర్తిగా నూతనమైన మార్పులకు నిదర్శనమని, గ్రీన్ టెక్నాలజీ ద్వారా నగరాల్లో కాలుష్యాన్ని నియంత్రించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఇలాంటి ఆధునిక యంత్రాలు మరిన్ని వీఎంసీకి రాబోతున్నాయని, భవిష్యత్తులో విజయవాడలో చిన్న గుంత పడినా 15 నిమిషాల్లోనే మరమ్మత్తు జరిగేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు లతో పాటు ఎన్.డి.యే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ చౌదరి ( సుజనా చౌదరి). బడ్జెట్ పై ప్రసంగం..



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ బడ్జెట్ కు సంబంధించిన పలు అంశాలపై అసెంబ్లీ లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడారు.16వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా కేంద్రం నుంచి ఏపీకి సుమారు రూ 60 వేల కోట్లుప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలి.కేంద్రంలో ఎంపీ లాడ్స్ నిధుల మాదిరిగా రాష్ట్రంలో ఎమ్మెల్యే లకు కూడా నిధులు కేటాయించాలని సభను కోరిన సుజనా చౌదరి.విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని సుజనా చౌదరి.కోరారుతన పశ్చిమ నియోజకవర్గంలో 19 నెలల్లో కేవలం ప్రభుత్వం మీద ఆధార పడకుండా సుజనా ఫౌండేషన్, క్రిస్ప్, డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ , బీజీఎల్ , వంటి సంస్థల ద్వారా చాలా ప్రాజెక్టులు, అభివృద్ధి సంక్షేమానికి సంబందించిన కార్యక్రమాలు చేస్తున్నాము.. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ఇదే మాదిరిగా కొంత నిధులు కేటాయించి మిగతా నిధులు ఇతర వనరుల ద్వారా, కేంద్రం పథకాల ద్వారా నిధులు సమకూర్చుకుని పనులు పూర్తి చేయవచ్చని సుజనా చౌదరి..సూచించారు.దేశంలో పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ లు నడుస్తున్నాయి. ఏపీలో మాత్రం 3 పార్టీల కలయికతో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందన్న సుజనా చౌదరి..నరేంద్ర మోడీ - చంద్రబాబు నాయుడు -- పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంసంక్షేమం, అభివృద్ధి, సమతుల్యతతో ముందుకు సాగుతోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలు రాష్ట్రంలో సీయం చంద్రబాబు అమలు చేస్తున్నారు. 2024 లో సీయం అధికారంలోకి వచ్చాక శ్వేత పత్రం సమర్పించారు. ప్రస్తుతం పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు, అప్పుల స్థితి వెల్లడింపు అవసరం కాబట్టి మరోసారి వైట్ పేపర్ విడుదల చేస్తే ప్రజల్లో అవగాహన పెరుగుద్ది. రెవెన్యూ లోటు భర్తీకి అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. దీనిని అధికమించేందుకు ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాల్సి ఉందన్నారు.నాన్ రెవెన్యూ ఆదాయాలు పెంచేందుకు కార్పొరేషన్లపై అధ్యయనం అవసరంప్రభుత్వం 100 కోట్లతో స్టేట్ సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం..మైనింగ్ రంగంలో ప్రస్తుతం 10 శాతం ఆదాయం మాత్రమే వస్తోంది. మైనింగ్ కార్పొరేషన్ ద్వారా ఇంటర్ నేషనల్ టెండరింగ్ ద్వారా ఆదాయాన్ని పెంచవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తి చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంచవచ్చు. తల్లికి వందనం నిధులను ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వినియోగించాలిగత బడ్జెట్‌లో 98 వేల కోట్లు అప్పు, 58 వేల కోట్లు రీపేమెంట్‌కు వినియోగం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ లక్ష్యం 48 వేల కోట్లు – ఇప్పటివరకు 20 వేల కోట్లు ఖర్చుకేంద్ర–రాష్ట్ర సమన్వయంతో అభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతం చేయాలన్నారు.

# మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు ఊతం -కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటు

**స్వయం ఉపాధితోనే మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం : ఎంపీ కేశినేని శివనాథ్**

**ఎన్.ఐ.ఆర్.డి లో 7 విభాగాల్లో శిక్షణ పొందిన మహిళలతో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వయం ఉపాధి కోసం కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధితో పారిశ్రామిక వేత్తలుగా మారి ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అలాగే మార్కెటింగ్ పరంగా కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ మిల్లెట్స్, గార్మెంట్స్ అండ్ లెదర్, నాచురల్ ఫార్మింగ్ , తేనె తయారీ, జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ హెర్బల్ ప్రొడక్ట్స్ తయారీ పై శిక్షణ పొందిన ఏడు గ్రూపుల మహిళలతో గ్రూపుల వారీ గా విడివిడిగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పిడి డి.ఆర్.డి.ఎ నాంచారయ్య కూడా పాల్గొన్నారు. మహిళలు తాము తయారు చేసిన వస్తువులను ఎంపీ కేశినేని శివనాథ్ కి చూపించారు. ఆ వస్తువుల నాణ్యత, భద్రత ల కోసం తీసుకున్న జాగ్రత్తల గురించి ఎంపీ కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలు తమకి రా మెటీరియల్ కొనుగోలు విషయంలో, మార్కెటింగ్ పరంగా, అధిక సంఖ్యలో వస్తువుల ఉత్పత్తికి తయారీ కోసం మెషినరీ పరంగా సహకారం అందించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ శిక్షణ పొంది వస్తువులు తయారు చేస్తున్న మహిళలకు మరింతగా ప్రోత్సహకం అందించే విధంగా తాము చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. . ఒకే రకమైన వస్తువులు తయారు చేసే వారందరికీ ఉపయోగపడే విధంగా కామన్ పెసిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కామన్ ఫెసిలిటీ సెంటర్స్ ను ఏర్పాటు చేయటానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ కల్పించే విధంగా..వారు ఆర్థికంగా మరింత ఉన్నత స్థానంలో వుండే విధంగా కావాల్సిన సహాయ సహకారాలు అందించటానికైనా ముందు వుంటామని తెలిపారు. ఇంటి ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాన్ని స్పూర్తిగా తీసుకుని మహిళలను ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి లో పలు విభాగాల్లో శిక్షణ ఇప్పించటం జరిగిందన్నారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా పిడి డి.ఆర్.డి.ఎ నాంచారయ్య మాట్లాడుతూ మిల్లెట్స్, గార్మెంట్స్ అండ్ లెదర్, నాచురల్ ఫార్మింగ్ , తేనె తయారీ, జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ హెర్బల్ ప్రొడక్ట్స్ గ్రూపులకు నాణ్యమైన రా మెటీరియల్ ఎక్కడ దొరుకుతుందనే అంశాలపై అవగాహన కల్పించారు. . అలాగే వస్తువుల తయారీ చేసే క్రమంలో, వాటిని మార్కెటింగ్ చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ అందించే సహాయంతో పారిశ్రామిక వేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి రూరల్ కో ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ, న్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి, ఎన్టీఆర్ జిల్లా సమైక్యఅధ్యక్షురాలు కందుల కల్పన, విజయవాడ రూరల్ సమైక్య అధ్యక్షురాలు సుహాసిని లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో డిసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో డిసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరు గుతుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మధురానగర్, దేవీనగర్, బి ఆర్ టి ఎస్ రోడ్, సింగనగర్, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డీసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలని, సైడ్ కాలువల్లో పూడికలు, సిల్ట్ కచ్చితంగా తొలగించాలని అన్నారు. కొత్త రాజరాజేశ్వరి పేటలో నిర్మాణం దశలో ఉన్న అవుట్ఫాల్ డ్రైన్ ను పరిశీలించారు, నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. మధుర నగర్ లోని రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్లో గల అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించా లని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బుధవారం ఉదయం సుధా ఫెర్టిలిటీ సెంటర్, ఎంజి రోడ్ లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సుధా ఫెర్టిలిటీ సెంటర్, ఎంజి రోడ్ లో క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 సాధనకు మరింత ఉత్సాహంగా పని చేద్దాం

**ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిసిన ఎ.పి.ఎస్.ఎమ్.ఎఫ్.సి డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ ఏడాది మరింత ఉత్సాహంతో పనిచేసి స్వర్ణాంధ్ర 2047, వికసిత్ భారత్ 2047 సాధనకు కృషి చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ ను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ హసీమ్ బేగ్ రూపొందించిన 2026 క్యాలెండర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు సుబ్బారావు, ఇర్ఫాన్, అబ్దుల్ హజీమ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో

# సీతారాంపురంలో మినీ గోకులం ప్రారంభం

**రెడ్డిగూడెం ఫిబ్రవరి 18,(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట పంచాయితీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో పశు సంపదాభివృద్ధికి మరో మైలురాయి నమోదైంది. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో శాంక్షన్ అయిన రాజు బోయిన గోపి ఆరు పశువుల మినీ గోకులంను ముప్పిడి నాగేశ్వరరెడ్డి, రమేష్ బాబు ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న నాగేశ్వరరెడ్డి, "చిన్న రైతు--కూలీ కుటుంబాలకు స్థిరమైన ఆదాయం అందించే మార్గమే మినీ గోకులం అన్నారు. పాల ఉత్పత్తి పెరగడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి" అని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు గ్రామాల వరకూ సమర్థంగా చేరేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల పంచాయితీ విస్తరణ అధికారి, గ్రామ సెక్రెటరీ మల్లాది పోతురాజు చాట్ల చందా, సోమేశ్వరరావు.. కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు పశువుల సంరక్షణ, పోషణ, వ్యాధి నివారణ చర్యలపై అవగాహన



కల్పించారు.గ్రామస్తులు ఈ మినీ గోకులం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, మహిళా సంఘాలకు ఆదాయం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పశుసంపద ద్వారా స్వయం ఉపాధి ప్రోత్సాహంతో గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తామని



నాయకులు స్పష్టం చేశారు.గ్రామీణ సుసంపన్నతే లక్ష్యం అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమం, సీతారాంపురం గ్రామానికి కొత్త ఆశలు నింపింది.

## అగ్ని ప్రమాద బాధితులకు చలమలశెట్టి ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత.



**మచిలీపట్నం ఫిబ్రవరి 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** బందరు మండలం పోతేపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదములో సర్వము కోల్పోయిన కటికల సుబ్బారావు కుటుంబానికి చలమలశెట్టి ఛారిటబుల్ ట్రస్ట్ నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి, దుస్తులను బాధితుని అందించారు. తోట రాజేష్ , పోతేపల్లి జనసేన పార్టీ ఇన్చార్జ్ కమ్మిలి మధు, టి.డి.పి పార్టీ ఇన్చార్జ్ శ్రీపతి చంద్రబాబు (ఎక్స్ సర్పంచ్) పోతేపల్లి, ట్రస్ట్ సభ్యులు చిలంకుర్తి వాసు, ట్రస్ట్ మేనేజరు చలమలశెట్టి పాండురంగారావు సభ్యులు కలసి ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజరు మాట్లాడుతూ అగ్ని బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి ఛారిటబుల్ ట్రస్ట్ వారు సమాజనికి చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా బాధితులను సత్వరం ఆదుకోవాలని కోరారు.

## సుజనా చౌదరి ద్వారా పశ్చిమ నియోజకవర్గానికి మహర్దశ..

**ఆయన వల్ల ఎన్టీఆర్ జిల్లా కే ఖ్యాతి లభించింది.**
**బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధులు వెల్లడి..**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి )**జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరిని ఘనంగా సత్కరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాంకింగ్ లలో విజయవాడ వెస్ట్ మొదటి స్థానంలో నిలిచినందున సంఘ సభ్యులు సుజనా చౌదరి కి అభినందనలు తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో సంఘ ప్రతినిధులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. సుజనా చౌదరి అంకిత భావం, నీతి నిబద్ధత, అనుభవం ద్వారానే విజయవాడ పశ్చిమ నంబర్ 1 గా నిలిచిందని కొనియాడారు. నియోజకవర్గంలో అభివృద్ధి తో పాటు ఆ నియోజకవర్గంలో అధికంగా ఉన్న బడుగు, బలహీనవర్గాలకు ఆశాజ్యోతిగా సుజనా చౌదరి నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నూకాలమ్మ యాదవ్, ప్రధాన కార్యదర్శి పిల్లా శ్రీనివాసరావు, క్రిష్ణా జిల్లా అధ్యక్షుడు క్రిష్ణార్జునరావు, ప్రధాన కార్యదర్శి వీరంకి శ్రీనివాస్, కనిశెట్టి లక్ష్మణరావు, తోట శివరామ్ , గురునాధ బాబు, అమర్ బాబు,, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగాలు అంటూ ఘరానా మోసం

**నకిలీ అపాయింట్మెంట్ లెటర్లు, ఐడి కార్డులు.**
**ఉద్యోగాల భర్తీకి డబ్బులు చెల్లించి**
**మోసపోయామంటున్న బాధితులు.**



**మచిలీపట్నం ఫిబ్రవరి 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**రైల్వే డిపార్ట్మెంట్ లో అనౌన్సర్ గా ఉద్యోగం ఇప్పిస్తానని తన దగ్గర 3.5 లక్షలు కట్టించుకున్నారని చిలకలపూడి కి చెందిన వేగేసిన గంగాభవాని ఆరోపించారు. బుధవారం మచిలీపట్నానికి చెందిన మొగనాటి కిషోర్ కుమార్ ఇంటి వద్ద మరో బాధిత మహిళ తో కలిసి ఆందోళన చేస్తూ పాత్రికేయులతో మాట్లాడారు. రైల్వే ఐడి కార్డులు, అపాయింట్మెంట్ లెటర్లు ఇవ్వడంతో నిజమైనవే అనుకుని నమ్మి మోసపోయినట్లు చెప్పారు. ఈ వ్యవహారం లో రాజకీయ నాయకులకు ప్రమేయం ఉందన్నారు. చిన్నం చిన్న అనే నాయకుడు తాను కౌన్సిలర్ నని చెప్పి పరిచయం చేసుకుని, పార్టీలో ఉన్నామని, తప్పకుండా ఉద్యోగాలు వస్తాయి, ఓపిక పట్టండి అంటూ, తమతో ఫోన్లో, వీడియో కాల్ చేస్తూ మాట్లాడినట్టు చెప్పారు. మూడు సంవత్సరాలగా కాలయాపన చేయడంతో పది రోజుల క్రితం మా డబ్బులు ఇచ్చేయాలని ఇదే ఇంటికి వచ్చి పట్టు బడితే ఆయన ఆసుపత్రి లో పడుకుని, ఇంటి ముందు (కిషోర్ ఇంటి వద్ద) గొడవ చేస్తున్నారంటూ తిరిగి మా పైన, మా తల్లితండ్రుల మీద కేసు పెట్టారని వాపోయారు. మాతో పాటు పామర్రు, ఇనకుదురు,మొగల్తూరు, నరసాపురం,పాలకొల్లు,భీమవరం కాళ్ళ మండలం ప్రాంతాలకు చెందిన 15 మంది దగ్గర డబ్బులు వసూలు చేశారని తెలిపారు. చిలకలపూడి పోలీసు స్టేషన్ లో మమ్మల్ని ఉద్యోగాల పేరుతో మోసం చేశారని పిర్యాదు చేశామని, పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పటమే గాని,పట్టించుకున్నది లేదన్నారు.ఇప్పటికైనా డబ్బులు ఇస్తే చాలని మీడియా ద్వారా తమ గోడు వెల్లడిస్తున్నామన్నారు.

## మచిలీపట్నంలో శుభకర ఆయుర్వేద సేవలు.

**18 ఏళ్లుగా ప్రజలకు నిస్వార్థ వైద్యం: డాక్టర్ రంగనాథ్.**



**మచిలీపట్నం ఫిబ్రవరి 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలో ఆయుర్వేద వైద్య సేవలకు విశేష స్పందన లభిస్తోందని శుభకర ఆయుర్వేద వైద్యశాల వైద్యుడు రంగనాథ్ తెలిపారు. గత 18 సంవత్సరాలుగా నిరంతరంగా ప్రజలకు సేవలందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రాచీన భారతీయ వైద్య విధానమైన ఆయుర్వేదాన్ని ఆధునిక చికిత్సా సదుపాయాలతో కలిపి ప్రజలకు చేరువ చేయడం తమ లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా కేరళ తరహా పంచకర్మ చికిత్సలు, క్షారసూత్ర విధానం ద్వారా మూలవ్యాధి నివారణ, జలూక చికిత్స ద్వారా రక్తశుద్ధి, శిరోధార ద్వారా మానసిక ఒత్తిడి తగ్గింపు వంటి ప్రత్యేక చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. దీర్ఘకాలిక నొప్పులు, సంధివాతం, చర్మవ్యాధులు, జీర్ణ సంబంధ సమస్యలకు సహజసిద్ధమైన మందులతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామన్నారు. అవసరమైన అన్ని ఆయుర్వేద ఔషధాలను స్థానికంగానే అందుబాటులో ఉంచి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందించడం తమ ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఇకపై కూడా ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

# యమ డాక్టర్???

**● సీల్డ్ కవర్లో ఎంక్వయిరీ రిపోర్ట్!!!**

**మచిలీపట్నం ఫిబ్రవరి 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో డాక్టర్ నిర్లక్ష్యంగా శస్త్ర చికిత్స చేయడంవలనే వివాహిత మృతి చెందిందని నగరంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. బలరాముని పేటకు చెందిన ఓ వివాహిత మహిళ ఒక ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేయించుకుందని, డాక్టర్ నిర్లక్ష్యంగా శస్త్ర చికిత్స చేయడం వల్లే మృతి చెందిందని జోరుగా ప్రచారం జరుగుతోంది. 35 సంవత్సరాల వివాహిత కు ఎటువంటి శారీరక రుగ్మతలు, రోగాలు లేకపోవడం శస్త్ర చికిత్స చేయించుకున్నాక హఠాత్తుగా మృతి చెందడం తీవ్ర కలకలం సృష్టించింది. దీనిపై స్థానికులు డాక్టర్ నిర్లక్ష్యం వల్లే వివాహిత మృతి చెందిందని, మృతి బయటకు పొక్కకుండా కుటుంబ సభ్యులతో రాజీ కుదుర్చుకున్నారని చెప్పుకుంటున్నారు. దీనికి బలం చేకూర్చే విధంగా ఇటీవల ఆ ఆసుపత్రి పై కృష్ణాజిల్లా వైద్య అధికారి ఎంక్వయిరీకి ఆదేశించారు. ఈ ఎంక్వయిరీ రిపోర్ట్ ను సీల్డ్ కవర్లో వైద్యశాఖ అధికారికి అందించారు. ఆ ఎంక్వయిరీ రిపోర్ట్ లో ఏముంది? అనే ఉత్కంఠ నగరవాసుల్లో నెలకొంది. నిజంగా డాక్టర్ నిర్లక్ష్యం వల్లే వివాహిత మృతి చెందిందా? లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా ? జిల్లా వైద్య శాఖ అధికారి నిగ్గు తేల్చి ప్రజలకు నిజ నిజాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఇటీవల కొన్ని వార్తాపత్రికలో డాక్టర్ నిర్లక్ష్యం వల్లే వివాహిత మృతి చెందిందని వచ్చిన కథనానికి, స్థానికులు డాక్టర్ నిర్లక్ష్యం వల్లే వివాహిత మృతి చెందిందని జోరుగా ప్రచారం జరుగుతూ ఉండటంతో ఆ ఆసుపత్రి పై కృష్ణాజిల్లా వైద్యశాఖ అధికారి ఎంక్వయిరీకి ఆదేశించారు. జిల్లా వైద్య శాఖ అధికారి యుగంధర్ ఎంక్వయిరీ రిపోర్టును చూసి ప్రజలకు నిజాలను వెల్లడించి స్థానికంగా జరుగుతున్న ప్రచారానికి శుభం కార్డు వేయాల్సి ఉంది. కాగా శస్త్ర చికిత్స చేసిన లేడీ డాక్టర్ నగరంలోనే ఒక ప్రముఖ డాక్టర్ గా గుర్తింపు పొందారు. దీనివల్ల ఆమె పేరు తెలిసినా బయటకు రాకుండా మేనేజ్ చేశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎంక్వయిరీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి నిజ నిజాలు నిగ్గు తేల్చి లేడీ డాక్టర్ తో పాటు మృతి చెందిన వివాహిత వివరాలను బహిర్గతం చేస్తే వాస్తవాలు తెలుస్తాయి.

## 'కాటూరి 'కుటుంబసభ్యులకు మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పరామర్శ





**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 18 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం చిరమన గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ సాగునీటి సంఘం చైర్మన్ కాటూరి జనార్ధన్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆయన ఉత్తరక్రియలు బుధవారం చిరమన గ్రామంలో నిర్వహించారు.ఈ ఉత్తరక్రియల కార్యక్రమానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలు హాజరై కుటుంబసభ్యులను పరామర్శించారు తొలుత కాటూరి జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు పులిమి రమేష్ రెడ్డి సయ్యద్ సందాని భాష అల్లా రెడ్డి ఆనంద రెడ్డి అయితా వెంకటేశ్వర్లు ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## పొనుగోడులో శ్రీశ్రీశ్రీ అంకమ్మ దేవత

# నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భక్తులకు**
**అన్నప్రసాద వితరణ**
**ట్రస్ట్ చైర్మన్ నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి**



**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 18 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం పొనుగోడు గ్రామంలోని బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ అంకమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ మేరకు మానవ సేవయే మాధవ సేవగా భావించే శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ప్రముఖ నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి మరోమారు తన ఉదారతను చాటుకున్నారు.గ్రామస్తుల



కోరిక మేరకు విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు కంచి పరమేశ్వర్ రెడ్డి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేపట్టారు రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు.అలాగే భోజనాన్ని ఏర్పాటు చేసినందుకు పొనుగోడు గ్రామ ప్రజలు పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ప్రతినిత్యం రోగులకు వారి సహాయకులకు హాస్పటల్ సిబ్బందికి అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తూ ఎందరో ఆకలి తీరుస్తున్న కంచి పరమేశ్వర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని వారిపై వారి కుటుంబం పై ఆ అంకమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పొనుగోడు గ్రామస్తులు కోరుకుంటున్నారు ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని నిరుపేదల ఆకలి తీర్చడమే ధ్యేయంగా పరమేశ్వర్ రెడ్డి చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు.

## పన్ను వసూళ్ళు పై సర్కిల్ 1 రెవెన్యూ సిబ్బంది తో సమీక్ష

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పన్ను వసూళ్ళు పై సర్కిల్ 1 రెవెన్యూ సిబ్బంది తో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం సాయంత్రం సర్కిల్ 1 కార్యాలయం చిట్టీనగర్ లో డిప్యూటీ కమిషర్ రెవిన్యూ జి. సృజన, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన ఆధ్వర్యం లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో సర్కిల్ 1 పరిధి లో గల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ సెక్రెటరీస్ తో పన్ను వసూళ్ళ పై పురోగతి ఉండాలని, ఖాళీ స్థలాల పన్నుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. నగరాభివృద్ధికి పన్ను వసూళ్ళు కీలక పాత్ర పోషిస్తుందని, అందుకోసం అందరు కృషి చెయ్యాలని అన్నారు. ఈ సమావేశం లో అసిస్టెంట్ కమిషనర్ ఎ యూ బి శర్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ సెక్రటరి లు పాల్గొన్నారు.

## బిఎస్ఆర్ ఆర్థిక సహాయంతో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ.



**కైకలూరు ఫిబ్రవరి 18 (వార్తా ప్రభ)**ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు కైకలూరు మండలం ఆచవరం గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక నాయకులు, అధికారులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.గ్రామంలో శుద్ధమైన తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు.షెడ్డు నిర్మాణాన్ని బూరుబోయిన రాధాకృష్ణ మూర్తి జ్ఞాపకార్థం, వారి కుమారుడు బూరుబోయిన శ్రీనివాసరావు (బి ఎస్ ఆర్) ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.ఎన్నికల హామీలలో భాగంగా ఆచవరం గ్రామానికి వాటర్ ప్లాంట్ నిర్మిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆచవరం గ్రామ సర్పంచ్ కట్టా నాగరాజు గౌడ్, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా కట్టవాని పాలెంలో

# ప్రభ ఊరేగింపు అన్నవితరణ

**పాల్గొన్న జనసేన నాయకులు రాష్ట్ర కార్మికుల సంక్షేమ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతి.**



**కలిదిండి ఫిబ్రవరి 18 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కలిదిండి మండలం కట్టవాని పాలెం గ్రామంలో మహా శివరాత్రి మహోత్సవం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రభ ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ప్రభ ఊరేగింపులో భక్తులు భారీగా పాల్గొన్నారు.ఉత్సవాలు ముగిసిన అనంతరం జన్ను భాస్కర్ రావు గ్రామంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు మరియు గ్రామస్థులకు ప్రసాదంగా అన్నదానం అందజేశారు.ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, ఆంధ్ర రాష్ట్ర కార్మికుల సంక్షేమ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతిరావు పాల్గొన్నా రు.ఆయన మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహ దపడతాయని అన్నారు.గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు తగు సూచనలు అందించిన డి ఈ ఓ ఎల్, చంద్రకళ



**రెడ్డిగూడెం, ఫిబ్రవరి 18(వార్తాప్రభ ప్రతినిధి ):**పదవ తరగతి వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం నాడు జిల్లా విద్యాశాఖ అధికారిని ఎల్. చంద్రకళ రెడ్డిగూడెం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, అంబేద్కర్ గురుకుల పాఠశాల, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిగూడెం ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి ఫైనల్ పరీక్ష నందు ప్రతి ఒక్క విద్యార్థిని ఉత్తీర్ణత సాధించాలని అందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ పజ్జూరి రమేష్ బాబు మరియు ఉపాధ్యాయులు ఎంఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపల్లి కళాకారుల అభివృద్ధికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అవగాహన ఒప్పందం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18(వార్తా ప్రభ ప్రతినిధి):** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ ఐ టి హెచ్) విజయవాడలో కొండపల్లి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సొసైటీ తో కొండపల్లి కళాకారుల అభివృద్ధి కోసం అవగాహన ఒప్పందం కుదిరింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ లక్ష్మి శ హాజరయ్యారు. ఆర్ఐటిహెచ్ విజయవాడ సీఈఓ జి. కృష్ణన్, సిబ్బంది మరియు కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ అధ్యక్షులు ఉదయగిరి సూర్యప్రకాశ్, కమిటీ సభ్యులు ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు.సహకార అంశాలుఈ ఒప్పందం ద్వారా కళాకారుల సమాజ అభివృద్ధి, నిరంతర హ్యాండ్‌హోల్డింగ్ సహాయం, సంప్రదాయ నైపుణ్యాల అభివృద్ధి మరియు మెరుగుదల, ఉత్పత్తుల ఆవిష్కరణ మరియు డిజైన్ అభివృద్ధి, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెట్ లింకేజీలు, నైపుణ్య శిక్షణ, సాంకేతిక,మౌలిక వసతుల మద్దతు వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త దృష్టిని వివరించి, కళాకార కుటుంబాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.ఈ భాగస్వామ్యం ద్వారా కొండపల్లి కళలకు ఆధునికతను జోడిస్తూ, సంప్రదాయ వారసత్వాన్ని కాపాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించనున్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్వీట్లు అరటి పండ్లు పంపిణీ

**పెంచల రుథిర్ ఆదిత్య జన్మదిన సందర్భంగా స్వీట్లు పంపిణీ**



**చేజర్ల ఫిబ్రవరి 18 (వార్తాప్రభ)** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుట్టినరోజులు లాంటి ప్రత్యేక సందర్భాల్లో శుభదిన్ భోజన్ లొ భాగంగా స్నాక్స్ పాఠశాల అధ్యాపకులు రవిబాబు తెలిపారు.బుధవారం సుబ్ దిన్ భజన్ లో భాగంగా కాకివాయ గ్రామానికి చెందిన వి.పెంచల రుదిర్ ఆదిత్య జన్మదినం సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిల్లుపాడు ఎంపిపిఎస్ కాకివాయి మెయిన్ కాకివాయి హరిజన వాడ టీ. కే.పాడు హరిజన వాడ పాఠశాలల్లోని 250 మంది విద్యార్థులు అందరికీ స్వీటు అరటిపండు అందించడం జరిగింది.వారికి మా పాఠశాలల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు.

## మంత్రిచే టీటీడీ బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ



**తిరుపతి :ఫిబ్రవరి 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** టీటీడీ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర డైరీను ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అమరావతి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి సంక్షేమ మంత్రి సవిత చేతుల మీదుగా బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.డైరీ విడుదల సందర్భంగా బిసి సంఘ ప్రధాన కార్యదర్శి గంగా రాజ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతకు, పరస్పర సహకారానికి ఈ డైరీ ఉపయుక్తమవుతుందని తెలిపారు. మంత్రి సవితఎసంఘ కార్యకలాపాలను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘ కోశాధికారి ఏ. కామరాజు, ఉపాధ్యక్షుడు వెంకటరమణ ,మాజీ అధ్యక్షుడు ఏ. వాసు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలి



**గన్నవరం ఫిబ్రవరి 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యక్తిగత పరిశుభ్రతే మన ఆరోగ్యానికి మూలం అని గన్నవరం రెడ్ క్రాస్ చైర్మన్ చిన్ని మాధవి పేర్కొన్నారు. నిన్న స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో వాలంటీర్ సేవలు అందించిన బాలికలకు గన్నవరం రెడ్ క్రాస్ తరఫున పరిశుభ్రత కిట్స్ అందచేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ వి. కృష్ణ మోహన్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యానికి యోగా మరియు మెడిటేషన్ రోజూ చెయ్యడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతి ,పి టి టీచర్లు గీత,తాన్యా కుమారి మరియు రెడ్ క్రాస్ సభ్యులు ఎం. విజయ కుమార్,గన్నె వెంకట్ రావు, మల్లిఖార్జున ప్రిన్సిపాల్ రాయుడు , లాయరు తాతా రావు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ని అభినందించిన బి.సి. నాయకులు



**పెదన వార్త ప్రభ ఫిబ్రవరి 18** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వై నూకానమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ నాయకులు ఉమ్మడి కృష్ణాజిల్లా బిసి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. శాలువా కప్పి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 175 నియోజకవర్గాల్లో మొదటి స్థానాన్ని ఎన్టీఆర్ జిల్లాకి గౌరవాన్ని తీసుకువచ్చి పశ్చిమ నియోజకవర్గాన్ని ఒక దిశ దశగా మార్చిన నాయకుడు పేద ప్రజలకు బిసి బడుగు బలహీన వర్గాల కు ఆశాజ్యోతి గా ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధి అందించడంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు వై నూకానమ్మ కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గూడవల్లి కృష్ణార్జున రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ని అభినందించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామర్తి వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి కాలేపు సూరిబాబు అధ్యక్షులు బొర్రా కాశీ విశ్వేశ్వరరావు పెదన నియోజకవర్గ అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు గూడూరు మండల అధ్యక్షులు సిరివెళ్ల సుబ్రహ్మణ్యం పెదన మండల అధ్యక్షులు మట్టా వెంకటేశ్వరరావు, కృత్తివెన్ను మండల అధ్యక్షులు రామకృష్ణ, బంటుమిల్లి మండల అధ్యక్షులు కట్టా శేషుబాబు జిల్లా నాయకులు మురాల ఫణి ణి వేముల వెంకటప్రసాద్ బెల్లంకొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ తో నులిపురుగులు నులిమేద్దాం



**కోడూరు,ఫిబ్రవరి18(వార్తా ప్రభ) :** చిన్నారుల్లో రక్తహీనతకు దారి తీసే నులిపురుగులను ఆల్బెండజోల్ మాత్రలతో నులిపేద్దామని కోడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారిణి రాణీ సంయుక్త పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోడూరు శివారు స్వతంత్రపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీచేశారు. ఏడాది నుండి 19 ఏళ్ళలోపు పిల్లల్లో నులిపురుగుల సమస్య ఎక్కువగా ఉంటుందని. కావున చిన్నారులుకు తప్పనిసరిగా నులిపురుగుల మాత్రలు తల్లి తండ్రులు వేయించాలని వైద్యఅధికారిణి సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉమామహేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ మస్తాన్.ఎ.ఎన్.ఎమ్ లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు

## వైభవంగా ప్రారంభమైన అద్దంకి నాంచారమ్మ గ్రామోత్సవం



**కోడూరు, ఫిబ్రవరి18(వార్తా ప్రభ) :** విశ్వనాధపల్లి కృష్ణానది తీరాన కొలువుదీరి భక్తుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న అద్దంకి నాంచారమ్మ అమ్మవారి గ్రామోత్సవం డప్పుల వాయిద్యాల మధ్య వైభవంగా ప్రారంభమైంది. బుధవారం రామినీడు ఉత్సవం అనంతరం కొండవీటి వంశీకుల ఇంటి వద్ద చిన్న అమ్మవారు తొలిపూజలు అందుకుని గ్రామోత్సవానికి చిన్న అమ్మవారు బయలుదేరినట్లు ఆలయ చైర్మన్ తోట వెంకట సూర్య నరసింహారావు తెలిపారు.15 రోజులు పాటు గ్రామోత్సవం జరుగుతుందన్నారు.

## మూసాపేటలో జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు.అడ్డుకట్ట వేయడంలో టౌన్ ప్లానింగ్ విభాగం విఫలం.



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (వార్తాప్రభ):** అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయడంలో మూసా పేట మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.అనుమతులకు మించి బహుళ అంతస్తుల నిర్మాణం జరుగుతున్న అధికారులు తమకు పట్టనట్లు చోద్యం చూస్తుండటం పై పలు అనుమానాలకు తావిస్తుంది. భరత్ నగర్ కాలనీలోని ఎస్ పి నగర్ లో 12-5-86 హౌస్ నెంబర్ పై 216 గజాల స్థలాన్ని రెండు భాగాలుగా అంటే 108 గజాలు, 108 గజాలుగా రిజిస్ట్రేషన్ చేసుకుని నిర్మాణం ప్రారంభించారు.108 గజాల స్థలానికి స్త్రం1 పర్మిషన్ వస్తుంది కానీ నాలుగు అంతస్తులు, పెంట్ హౌస్ నిర్మాణం కూడా చేస్తున్నారు. అయినా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. రానున్న రోజుల్లో ఏదైనా ప్రమాదం జరిగిన బాధ్యులు ఎవరు అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంటి ముందు 10 అడుగుల వెడల్పు రోడ్డు ఉంది. నాలుగు అంతస్తులు, పెంట్ హౌస్ నిర్మాణం కూడా నిర్మిస్తే వాహనాల పార్కింగ్, డ్రైనేజ్ నిండిపోవడం, మంచినీరు సరిపోక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుంది.అంతే కాకుండా మైసమ్మ చెరువు నుంచి వచ్చే ఓపెన్ నాలా ఉంది. పూర్తి వెడల్పు 16 అడుగులు ఉన్నప్పటికీ కబ్జాకు గురై 8 అడుగులకు చేరింది.ఆది కూడా భావన నిర్మాణం తో 2 అడుగులు నాలను ఆక్రమించి నిర్మాణం చేపట్టారు.స్థానిక ప్రజలు కాలనీకి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ప్రయత్నాలు చేసిన అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదు. మాములు మత్తులో అధికారులు నాలా స్థలాన్ని పట్టించుకోవడం లేదని స్థానిక వాపోతున్నారు. మున్సిపల్ కార్యాలయమే కాకుండా జోనల్ కార్యాలయం కు కూత వేటు దూరంలో అక్రమ్ నిర్మాణం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.మున్సిపల్ కార్యాలయంలో న్యాక్ ఇంజనీర్ లే అవినీతికి పాల్పడుతూ తమకు అనుకూలంగా ఉంటే ఎన్ని అంతస్థులైన నిర్మాణం చేసుకోవచ్చు.లేదంటే నోటీసులు ఇచ్చి కూల్చివేస్తున్నారని స్థానికంగా



అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డు కట్ట వేయాల్సిన అధికారులకే మాములు మత్తులో నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంటే అక్రమార్కులను ఆపేది ఎవరు అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలోని పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి,ఫిబ్రవరి 18. (వార్తాప్రభ)** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్పీ పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో కలిసి సమీక్షించారు. కేసు ఫైళ్లను స్వయంగా పరిశీలించిన ఆయన, ముఖ్యంగా తీవ్రమైన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "ప్రజల భద్రతే మన ప్రథమ కర్తవ్యం" అని గుర్తు చేస్తూ, ప్రతి కేసులో పారదర్శకమైన విచారణ జరిపి బాధితులకు పోలీసులు కొండంత అండగా నిలవాలని, సత్వర న్యాయం అందేలా చూడాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలివ్ కార్యక్రమంపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. పి పి టి ప్రజెంటేషన్ ద్వారా ప్రమాద పరిస్థితులను సమీక్షించిన ఆయన, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 'బ్లాక్ స్పాట్‌లను' గుర్తించి అక్కడ సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రహదారులకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించడమే కాకుండా, రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి హైవే అథారిటీ మరియు పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకుని సరిదిద్దాలన్నారు. ప్రతిరోజూ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ మరియు మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, విలేజ్ పోలీస్ అధికారులు ముందస్తు సమాచార సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచుతూ, బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది 'పాపిలోన్ డివైస్' ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించాలని ఆదేశించారు. ముఖ్యంగా వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల ఆస్తి రక్షణే లక్ష్యంగా దొంగతనాలు జరగకుండా రాత్రి గస్తీని మరియు బీట్లను ముమ్మరం చేయాలని, ప్రజలకు దొంగతనల నివారణ అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. మహిళా భద్రత, ఆర్థిక నేరాలు మరియు సైబర్ మోసాల పట్ల ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యపరచాలన్నారు. ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం కలిగేలా పారదర్శక సేవలు అందించాలని పిలుపునిచ్చారు.రానున్న రంజాన్ పండుగను మతసామరస్యంతో, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి ప్రజలకు సూచించారు

## మధ్యాహ్న భోజనం అవకతవకల పై పూర్తి విచారణ జరపాలి



**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 18(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంపై పూర్తి విచారణ జరిపించి నిర్వాహలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కొండపల్లి బిజెపి, జనసేన నేతలు. బుధవారం పాఠశాల డెవలప్మెంట్ కమిటీ సభ్యులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం పథకంపై నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదని తీవ్రంగా హెచ్చరించారు. సమగ్ర విచారణ జరిపించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పాఠశాలలో సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ఆయన చేస్తున్న కృషికి తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్న దుర్గా ప్రసాద్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెరుకుమల్లి రాధిక,జనసేన పట్టణ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి సుధీష్ణ, కో-ఆప్షన్ సభ్యులు యర్రం శెట్టి నాని, బిజెపి ఓబీసీ మోర్చా సెక్రెటరీ కృష్ణకుమారి,సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల నిరసన



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గ పరిధిలోని 24 సహకార సంఘాల ఉద్యోగులు కేడీసీసీబీ జి.కొండూరు బ్రాంచి వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జీవో నంబర్ 36 అమలు చేయాలని, 2019 తరువాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డ్యూ టూ పద్దులను రద్దు చేయాలని, చట్టప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, 2014, 2019 వేతన సవరణ చట్టం అమలు చేయాలని కోరారు. ఆరోగ్య బీమా, టర్మ్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్లు అమలు చేసే వరకు సంఘాల్లో సేవలు నిలిపివేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సైబర్ నేరం జరిగిన గంటలోపు స్పందించడం కీలకం

**- సైబర్ క్రైమ్ మహిళా ఎస్సై విజయలక్ష్మి**




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** సైబర్ నేరం జరిగిన మొదటి గంటలోపు స్పందించడం అత్యంత కీలకమని, దీనినే 'గోల్డెన్ అవర్' అంటారని సైబర్ క్రైమ్ మహిళా ఎస్సై విజయలక్ష్మి అన్నారు. సైబర్ నేరాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డీసీపీ కృష్ణ ప్రసన్న సూచనలతో సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం కొండపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీటీపీఎస్ కు చెందిన సుమారు 120 మంది విశ్రాంత ఉద్యోగులకు సైబర్ క్రైమ్ పై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ క్రైమ్ ప్రభుత్వ వెబ్ సైట్ లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. తాము మాత్రమే జాగ్రత్తగా ఉండటం కాకుండా, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసరాల వారికి కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను పూర్తిగా నియంత్రించవచ్చని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రధాన సైబర్ నేరాలను వివరించారు. ముఖ్యంగా పెట్టుబడి మోసాలు, టాస్క్ ఆధారిత మోసాలు, రుణ మోసాలు, డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు, బహుమతి మోసాలు, గుర్తింపు దొంగతనం, మ్యాట్రిమోనియల్ మోసాలు, క్రెడిట్ కార్డు మోసాలు, ఓటీపీ దుర్వినియోగం, ఫిషింగ్ లింకులు, ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే మోసాల గురించి ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 18(వార్తా ప్రభ ప్రతినిధి):** బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైందని... రేపట్నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం అవుతాయని తెలిపారు సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా.ఈ సందర్భంగా అందరికీ రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వీర్ల శ్రీరామ్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** విజయవాడలోని వార్తా ప్రభ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వార్తా ప్రభ ఎడిటర్ వీర్ల శ్రీరామ్ యాదవ్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య ఆయన సతీమణి మైలవరం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు పసుపులేటి రేణుకాదేవి శ్రీరామ్ యాదవ్ గారికి శుభాకాంక్షలు తెలిపి ఆయన ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వయసు ను సైతం లెక్కచేయకుండా ఎంతమంది పాత్రికేయ మిత్రుల సమస్యలకు పరిష్కార మార్గంగా మంత్రులకు అధికారులకు వారి సమస్యలను తెలిపి సామరస్యంగా పరిష్కరించే పోరాట యోధులు శ్రీరామ్ యాదవ్ గారిని. ఇలాంటి పోరాటయోధులు ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా ఏపి ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షుడు, పాత్రికేయ మిత్రుడు వీర్ల శ్రీరామ్ పుట్టినరోజు వేడుకలు..

**గుడివాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** పాత్రికేయ రంగంలో గత 35 సంవత్సరాలుగా పాత్రికేయ విలువలకు కట్టుబడి పాత్రికేయుల హక్కుల సాధన కోసం నిర్విరామంగా కృషి చేసిన పోరాటయోధుడు ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ 60వ జన్మదినోత్సవ వేడుకలు స్థానిక కృష్ణజ్యోతి కార్యాలయంలో కృష్ణజ్యోతి ఎడిటర్ ఇన్ చీఫ్ మత్తి శ్రీకాంత్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. గుడివాడలోని వివిధ పాత్రికేయ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాత్రికేయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు వీర్ల శ్రీరామ్ యాదవ్ పాత్రికేయ సమాజానికి చేసిన సేవలపై ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మత్తి శ్రీకాంత్, నవ జనత ఎడిటర్ జి.శ్యాంబాబు, సీనియర్ పాత్రికేయులు బండారు రాధాకృష్ణ, పల్లెబాట రాజా తదితర పాత్రికేయులు మాట్లాడుతూ నాయకత్వానికి వన్నెతెచ్చిన శ్రీరామ్ యాదవ్ పత్రికా రంగంలో ఎంతోమందికి ఓనమాలు నేర్పించారని, ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆలోచన కలిగిన శ్రీరామ్ యాదవ్ పాత్రికేయ సమాజం నిలబడటానికి ప్రధాన వ్యక్తిగా అభివర్ధించారు. ఆర్థికంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ పాత్రికేయ సమస్యలపై మడమతిప్పని పోరాటాన్ని సాగించటం ఆయనలోని పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. పాత్రికేయ విలువలకు దగ్గరగా వ్యాపార ధోరణికి దూరముగా ఉండే శ్రీరామ్ తన కుటుంబం కంటే పాత్రికేయ కుటుంబమే ముఖ్యమని భావిస్తూ.. ఇందుకు ఆయనలోని పాత్రికేయ





సంఘ పోరాట స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ.. నన్ను ఇంతలా అభిమానిస్తున్న పాత్రికేయుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని అన్నారు. పాత్రికేయులకు ఉన్న ఎన్నో సమస్యలపై ఇప్పటికే ప్రభుత్వ పెద్దలను కలిసి విన్నవించడం జరిగిందని, ఈ విషయమై మార్చి నెలాఖరులోపు ప్రభుత్వం పెద్దలు పాత్రికేయ సమస్యలపై పరిష్కారం చూపనిపక్షంలో ఏప్రిల్ నెలలో కలిసివచ్చే పాత్రికేయ సంఘాలతో కలిసి పోరాట బాట పట్టవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పెద్దలు సానుకూల ధోరణితో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి సాంబశివరావు, డిఆర్ బి ప్రసాద్, నారగాని అజయ్, వల్లభాపురం బుజ్జిబాబు, పండు బాబు దారం ఉపేంద్ర, వీర్ల శ్రీనివాస్ యాదవ్, పిల్లా శేఖర్, ధన్వంతరి, తల సిల నాగేశ్వరరావు, దుక్కిపాటి కృష్ణారావు, మాగంటి వెంకటేశ్వ రరావు, బద్దె ప్రకాష్, నవభారత్ గఫార్, జనతా ప్రసాద్, పుల్లేటి విజయ్, వాకర్స్ అర్జా ప్రసాద్, ఇ.వెంకటేశ్వరరావు తదితర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో సత్తాచాటిన కొమ్మారెడ్డి విద్యార్థులు..

**కృత్తివెన్ను,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** నవంబరు 2025 లో ఎడ్యుహంట్ నీట్– ఐఐటి అకాడమీ, విశాఖపట్నం వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన కలాం సైన్స్ ఒలింపియాడ్ మరియు శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లలో మా కొమ్మారెడ్డి స్కూల్ విద్యార్థులు లెవెల్ -- 1 లో తరగతుల వారీగా వివిధ జాతీయ స్థాయి ర్యాంకులు సాధించి లెవెల్ -- 2 కు ఎంపికయ్యారు. వీరికి గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ ను ప్రధానం చేయడం జరిగింది. కలాం సైన్స్ ఒలింపియాడ్ లో తరగతుల వారీగా జాతీయ స్థాయి లో ప్రతిభ చూపిన మా విద్యార్థులు :- ఇ. దివిజ (10 వ తరగతి) – జాతీయ స్థాయి 54 ర్యాంక్ -- గోల్డ్ మెడల్ కె. వెంకట పావని (10 వ తరగతి) – జాతీయ స్థాయి 101 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ యన్. గీతిక ప్రియ (9 వ తరగతి ) -- జాతీయ స్థాయి 2,101 ర్యాంక్ -- గోల్డ్ మెడల్ యం. పృథ్వి తేజ (9 వ తరగతి ) -- జాతీయ స్థాయి 2,285 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ హెచ్.ఎ. ఫాతిమా (9 వ తరగతి ) -- జాతీయ స్థాయి 2,285 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ యస్. జాహ్నవి ( 8 వ తరగతి) -- జాతీయ స్థాయి 6,750 ర్యాంక్ -- గోల్డ్ మెడల్ సి. హెచ్. అక్షయ నాగ సింధు ( 8 వ తరగతి) -- జాతీయ స్థాయి 7,525 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ వి. మోజెస్ ఫిన్ని ( 8 వ తరగతి) -- జాతీయ స్థాయి 7,525 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో తరగతుల వారీగా జాతీయ స్థాయి లో ప్రతిభ చూపిన మా విద్యార్థులు :- జె.జి. రత్నాకర్ (10 వ తరగతి)– జాతీయ స్థాయి 45 ర్యాంక్ -- గోల్డ్ మెడల్ పి. రవళి (10



వ తరగతి)– జాతీయ స్థాయి 83 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ కె. గీతిక (9 వ తరగతి ) -- జాతీయ స్థాయి 984 ర్యాంక్ -- గోల్డ్ మెడల్ కె. నందిని (9 వ తరగతి ) -- జాతీయ స్థాయి 2323 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ పి. మహిధర్ (8 వ తరగతి) – జాతీయ స్థాయి 638 ర్యాంక్ -- గోల్డ్ మెడల్ పి. కావ్య శ్రీ (8 వ తరగతి) – జాతీయ స్థాయి 684 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ జి. కార్తికేయ (8 వ తరగతి) – జాతీయ స్థాయి 684 ర్యాంక్ -- సిల్వర్ మెడల్ ఈ విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య డైరెక్టర్ & వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# అంతర్జాతీయ పోటీలలో ఏఎన్నార్ విద్యార్థికి ప్రథమ స్థానం



**గుడివాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** నేపాల్ లోని పోఖారా ప్రాంతంలో జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఏ.ఎన్.ఆర్ కళాశాల విద్యార్థి గొంగడి దుర్గ సత్యనారాయణ, బి.ఎ. ద్వితీయ సంవత్సర ము 66 కే.జీ.ల విభాగంలో (బెంచ్, డెడ్, స్క్వాడ్) మొత్తం 610 కేజీ.ల బరువును ఎత్తి ప్రథమ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి లు విద్యార్థిని అభినందించారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బొందలపాటి రామకృష్ణ



**నందిగామ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** 16వ అదనపు జిల్లా కోర్టులో అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది బొందలపాటి రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్యను కలిసి శాలువాతో సత్కరించి ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివరాజ్ (చిన్ని)కి పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ న్యాయవాదులు షేక్ కరీముల్లా,నారాయణరావు, చాపల రామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము, నాయకులు కత్తురోజు శ్రీనివాసచారి,సయ్యద్ ఆసీంభాష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చింతపాడు హైస్కూలులో వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు..






**కైకలూరు,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** చింతపాడు హైస్కూలులో వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని బలే భాగ్యలక్ష్మి , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు చక్కని కాస్ట్యూమ్‌లతో వేదికపై ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. చిట్టి చిట్టి చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, స్కిట్లు, పాటలు మరియు జానపద నృత్యాలు సభికులను మంత్రముగ్ధులను చేశాయి. విద్యార్థుల ప్రతిభకు అందరూ ప్రశంసలు కురిపించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల విద్యా, క్రీడా మరియు సాంస్కృతిక ప్రతిభను అభినందిస్తూ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని శ్రీమతి బలే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. తదుపరి 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి, వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆశీస్సులు అందించారు. విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను పంచుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది..

# ఏపీ అసెంబ్లీలో గుడివాడ విద్యార్థుల సందడి..

- చట్టసభల పనితీరుపై ప్రత్యక్ష అవగాహన. ! గుడివాడ విద్యార్థులతో గ్రూప్ ఫోటో దిగిన స్పీకర్ అయ్యన్న, ఎమ్మెల్యే లు..



**గుడివాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** అసెంబ్లీలో గుడివాడ మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. సభా విరామ సమయంలో ఎమ్మెల్యే రాము తో కలిసి స్పీకర్ అయ్యన్న పాత్రుడు విద్యార్థులను ఉత్సాహపరుస్తూ మాట్లాడారు. ఈ క్రమంలో బాగా చదువుకోవాలని విద్యార్థులకు స్పీకర్ దీవెనలు అందించారు. ముఖ్యంగా ఉద్యోగాలు సాధించాలని మాత్రమే అనుకోకుండా ప్రజా ప్రతినిధులు అవ్వాలనీ లక్ష్యంగా పెట్టుకోవాలనీ సూచించారు. నేటి తరం మంచి లక్ష్యాలతో ముందుకు వెళ్తే దేశం అభివృద్ధి చెందుతున్నారు. అసెంబ్లీకి వచ్చిన పిల్లలను సెలవు రోజుల్లో పోలవరం యాత్ర తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు స్పీకర్ సూచించారు. ఈ క్రమంలో విద్యార్థుల యాత్రకు తాను అన్ని సిద్ధం చేస్తానని స్పీకర్ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మా అందరికి లీడర్ అయిన అయ్యన్న లాంటి గొప్ప వ్యక్తులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ పర్యటనలో గుడివాడ మాంటిస్సోరి పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒకే ఊరు ఒకే బ్రాండ్ ఆగని ఫిర్యాదులు.. నిలిపివేసిన అమ్మకాలు




**విస్సన్నపేట,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో టీ టైమ్స్ నందు అమ్మకాలు జరిపే గోల్డ్ కింగ్ వినియోగించే వినియోగదారులు ఒక రకం గోల్డ్ కింగ్ సిగరెట్లు వాడకంతో దగ్గు వస్తుందని ఫిర్యాదు చేయడంతో అమ్మకాలు నిలిపివేసినట్లు టీ టైం ప్రొప్రైటర్ తుమ్మలపల్లి అనిల్ తెలియజేశారు. వినియోగదారుల ఆరోగ్యానికి దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల సిగరెట్లు అమ్మకాలు నిలిపివేసినట్లు ఆయన చెప్పారు.

# మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి విరాళం అందించిన దాతలు



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి కీర్తిశేషులు అడుసుమిల్లి ప్రసాదరావు జ్ఞాపకార్థకం వారి సతీమణి లక్ష్మి 10116/, కమ్మ శ్రీనివాసరావు జ్ఞాపకార్థకం ధనలక్ష్మి 10116/, ఆళ్ల దేవేందర్ రావు 5000/, వెలిసేటి సత్యనారాయణ10116/, విరాళంగా అందించారు. వారిని వారి కుటుంబాలను శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల బ్రహ్మసూత్ర మరకత మల్లికార్జున స్వామి వారు ఎల్లవేళల రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ వారికి ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆరోగ్య కేంద్రాల్లో పరిస్థితులు దారుణం

- అసెంబ్లీ దృష్టికి.. ఆరోగ్య కేంద్రాల దుస్థితి
- మెరుగుపరచాలన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

**గుడివాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** గుడివాడలో ఆరోగ్య కేంద్రాలు దారుణ స్థితిలో ఉన్నాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాల దుస్థితినీ అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వా నిర్లక్ష్య ధోరణితో అస్తవ్యస్తంగా పిహెచ్‌సీలు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఆరోగ్య వ్యవస్థను పరిశీలిస్తుంటే విస్తుపోయే విషయాలు బయటకు వస్తున్నాయన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో పారదర్శకంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గుడివాడలోని వంద పడకల ఏరియా ఆసుపత్రిలో దయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే రాము ప్రశ్నలకు మంత్రి సత్య కుమార్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీ క్వశ్చన్ అవర్లో ఎమ్మెల్యే రాము తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన వ్యవస్థల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్ల వ్యవస్థ ఒకటి అన్నారు. రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిస్థితి దారుణమైన పరిస్థితిలో ఉందన్నారు. గత పాలకులు హెల్త్ సెంటర్ల నిర్మాణానికి శంకుస్థాపనలైతే చేశారు కానీ...వాటిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గుడివాడ పట్టణంలో ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లు మంజూరు అయ్యాయన్నారు. అయితే బాపూజీ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఒక్కటి మాత్రమే నిర్మాణం పూర్తి తీసుకుందన్నారు. పురపాల సంఘ నిధులతో బేతవోలు హెల్త్ సెంటర్ ను అభివృద్ధి చేశామన్నారు. పునాది దశలో, నిర్మాణ దశలో ఉన్న ధనియాల పేటలో, స్లేటర్ పేట హెల్త్ సెంటర్ల భవన ఫోటోలను అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారు. గత



ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వ్యయం పెరిగి నాడు మంజూరైన రూ. 80లక్షల నిధులు నేడు సరిపోవటం లేదన్నారు. గుడివాడలో భవన నిర్మాణాలకు అవసరమైన రూ. 1.46 కోట్లు మంజూరు చేయాలని మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. నందివాడ మండలం రుద్రపాకలో ఉన్న 30 పడగల ఆసుపత్రికి పిహెచ్సి నిధులు మంజూరు చేశారని, భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి రుద్రపాకలో 30 పడకల సిహెచ్సి అభివృద్ధి చేయాలన్నారు. రామాపురం, మోటూరు, కౌతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలు శిథిలావస్థకు చేరుకొని దారుణ స్థితిలో ఉన్నాయన్నారు.

# ఘనంగా శ్రీసంపటాలమ్మ అమ్మవారి ఆలయ 27వ వార్షికోత్సవాలు ప్రారంభం



**చల్లపల్లి/అవనిగడ్డ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** చల్లపల్లి గ్రామదేవత, కోరిన కోర్కెలు తీర్చే ఇలవేలుపు శ్రీ సం పటాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ 27వ వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఫాల్గుణ శుద్ధ పాడ్యమి శతభిషా నక్షత్రయుక్త మేషలగ్న పుష్కరాంశమందు గం.10.25లకు విఘ్నేశ్వరపూజ, గోపూజ, అమ్మవారికి అభిషేకములతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. వేదపండితులు ఘంటసాల శతానందశాస్త్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ రజక పూజారి చల్లపల్లి కోటేశ్వరరావు దం పతులు పూజలు చేసి అలంకరణలు జరిపారు. ఆలయ కమిటీ పెద్దలు లంక కొండలు – వసుంధరా దేవి దంపతులు, కమిటీ ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రముఖులు, అమ్మవారి పుట్టింటి వారైన పత్తిపాటి వంశీయులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

# గుడివాడ సీసీఎస్ పీఎస్ గోదాములో అగ్నిప్రమాదం



**గుడివాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, గుడివాడ సీసీఎస్ పోలీస్ స్టేషన్ గోదాములో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో సీజ్ చేసిన వాహనాలు, మద్యం సీసాలు, స్వాధీనం చేసిన వస్తువులు దగ్ధమయ్యాయి. సీసీఎస్ పీఎస్ భవనం పక్కనే తహసీల్దార్, ట్రెజరీ, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. డీఎస్పీ ధీరజ్ వినీల్ పాటు అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై డీఎస్పీ విచారణకు ఆదేశించారు.

# కార్మిక నగరంలో మస్జీద్ పక్కా భవనం శుభారంభం..



**గుడివాడ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** స్థానిక కార్మిక నగరంలోని మస్జీద్–ఎ– మొహమ్మదీయ కమిటీ ఆధ్వర్యంలో ఎక్స్ టెన్షన్ పక్కా భవనం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గుడివాడ కార్మిక నగరం మరియు పరిసర ప్రాంత ముస్లిం సోదరులు అందరూ పాల్గొనడం జరిగింది. కమిటీ సభ్యులు ఈసుదు, నజీర్, బాబావలి, అబ్దుల్ ఖాదర్, షంషుద్దీన్, చోటు, అబ్దుల్ ఆస్సారి, జమీర్ భాష, హాజీ నాని అలీ, కలాం మహబూబ్ బాషా నూరు, నాగూర్ భాష మస్జీద్ ఇమామ్ నవీద్ ఆలం మరియు జమా అత్, జబీన్, సయ్యద్ గఫార్, మిరా షరీఫ్, రషీద్ బేగ్, ఇందిరానగర్ ఇమామ్, హబీబ్ ఆటోనగర్ ఇమామ్ అలీమ్ మియా ఖాన్ మస్జిద్ ఇమామ్ మౌలానా అక్బర్ పాల్గొన్నారని మస్జిద్ అధ్యక్షులు షేక్ అమీర్ భాష తెలిపారు.

# పెద్ద వంతెన నిర్మిస్తే నిర్మించండి లేదంటే వదిలేయండి

● తాత్కాలిక పనులు అవసరం లేదు ● తక్షణమే తాత్కాలిక మరమ్మత్తు పనులు ఆపేయండి ● కూలిపోయిన వంతెన వద్ద ఎన్నిసార్లు మరమ్మత్తులు చేయిస్తారు...? ● ఇప్పటికే రూ.70 లక్షలు ఖర్చుపెట్టి రెండుసార్లు మరమ్మత్తులు చేయించారు. ఏం లాభం? ● మళ్లీ రూ.40 లక్షలతో మూడోసారి మరమ్మత్తు పనులు మొదలుపెట్టారు ● కాంట్రాక్టర్లను బాగు చేయడం కోసమా..? లేక ఎవరికోసం..? ● గ్రామంలో ఎవరైనా చనిపోతే శవాలను కూడా తీసుకెళ్లడానికి సరైన దారి లేకపోయింది ● బుడమేరు కట్టలకు గండ్లు పడితే గండ్లు పూడ్చిన నాధుడు లేడు ● వైసీపీ ప్రభుత్వంలో ఏమీ చేయలేక పోయారు ● ప్రభుత్వం మారినా...కూలిన వంతెన స్థితిగతులు మారలేదు ● హెచ్.ముత్యాలంపాడులో బుడమేరు వంతెన వద్ద తాత్కాలిక పనులను అడ్డుకున్న తెదేపా నాయకులు, గ్రామస్తులు ● తాత్కాలిక మరమత్తు పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్ ● ఆర్ అండ్ బి డిఈ అప్పారావు గ్రామస్తులకు సర్ది చెప్పడంతో తిరిగి పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్







**జి.కొండూరు,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** కూలిపోయిన వంతెన స్థానంలో తిరిగి పెద్ద వంతెన నిర్మించండి.లేదంటే అలా వదిలేయండి. తాత్కాలిక పనులు అవసరం లేదు.గతంలో సుమారు రూ.70లక్షలు ఖర్చుపెట్టి రెండుసార్లు కూలిపోయిన వంతెన పక్కన తాత్కాలిక పనులు చేపట్టారు.అయినా ఎలాంటి ఉపయోగం లేదు.మళ్లీ సుమారు రూ.40 లక్షలతో మూడోసారి మరమ్మత్తు పనులు మొదలుపెట్టారు. ఇదంతా కాంట్రాక్టర్లను బాగు చేయడం కోసమా..? లేక ఎవరికోసం..? ఎట్టి పరిస్థితుల్లో మరమత్తు పనులు చేయడానికి వీలులేదని హెచ్.ముత్యాలంపాడు గ్రామం పక్కన బుడమేరు వాగుపై కూలిపోయిన వంతెన వద్ద మూడోసారి ప్రారంభించిన తాత్కాలిక మరమ్మత్తుల పనులను హెచ్.ముత్యాలంపాడు టీడీపీ పార్టీ నాయకులు, గ్రామస్తులు కలిసి అడ్డుకున్నారు.ఎట్టి పరిస్థితుల్లో పనులు చేయడానికి వీలులేదని ఆందోళనకు దిగారు. దీంతో చేసేదిలేక కాంట్రాక్టర్ పనులు నిలిపివేశా రు.

**డిఈ అప్పారావు సర్ది చెప్పడంతో సంటించిన గ్రామస్తులు :** వంతెన వద్ద తాత్కాలిక మరమ్మత్తుల పనులు హెచ్ ముత్యాలంపాడు గ్రామస్తుల ఆందోళనతో నిలిచిపోయాయని తెలిసి మైలవరం డివిజనల్ ఆర్ అండ్ బి డిఈ అప్పారావు వెంటనే బుడమేరు వంతెన వద్దకు వెళ్లి గ్రామస్తులకు సర్ది చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు.శాశ్వత వంతెన నిర్మాణానికి ఎస్టిమేషన్లు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని డిఈ గ్రామస్తులకు వివరించారు. వరద తాకిడికి బ్రిడ్జి కింద పునాదు ల వద్ద మట్టి కొట్టుకుపోకుండా ఉండేందుకు కాంక్రీట్ యాప్రాన్ వేస్తున్నామని, పాత వంతెన పక్కన తాత్కాలికంగా నిర్మించిన లోలెవల్ వంతెన ఎత్తు పెంచబోమని, అలాగే వంతెనలకు రెండు వైపులా ఉన్న అప్రోచ్ లను సిసి రోడ్లుగా మారుస్తామని, వరద నీరు సాఫీగా వెళ్లేందుకు వంతెన చివరిలో మరో రెండు ఖానాలు పెంచు తామని, గ్రామానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని డిఈ అప్పారావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.దీంతో గ్రామస్తులు తమ ఆందోళనను విరమించా రు.సమస్య సద్దుమనగటంతో కాంట్రాక్టర్ తిరిగి పనులు ప్రారంభించారు.

# బిలేగేట్స్ పర్యటనపై వైసిపి విష ప్రచారం సిగ్గుచేటు...

## –టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపాటు...



**అమరావతి,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ను బిలేగేట్స్ పొగడటాన్ని జీర్ణించుకోలేక బిల్ గేట్స్ పర్యటన పై జగన్ పేటిఎం బ్యాచ్ విషం కక్కుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడడం జగన్ కు ఏ మాత్రం ఇష్టం లేదని మరొకసారి రుజువైందని ఆయన విమర్శించారు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ పై ఆరోపణలతో సాక్షి మీడియా దిగజారి ప్రవర్తిస్తుందని ఆయన విమర్శించారు. ప్రపంచానికి సేవ చేసిన వ్యక్తిని అపవాదులతో కించపరచడం సాక్షి మీడియా ఓర్వలేని తనానికి నిదర్శనమని ఆయన అన్నారు బిల్ గేట్స్ అమరావతి పర్యటన పై జగన్ పేటిఎం బ్యాచ్ విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు రాష్ట్రానికి గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ రావడం ఏపీకి గర్వకారణమని ఆయన కొనియాడారు ఆరోగ్యం, విద్య, వ్యవసాయం రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సేవలు ప్రపంచానికి తెలుసు అని, ఒకప్పుడు హైదరాబాద్ అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని, ఇప్పుడు ఏపీ అభివృద్ధికి సహకరించేందుకు వచ్చిన అతిథిని దూషించడం దుర్మార్గమని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అంతర్జాతీయ పెట్టుబడులకు ఏపీ ఆకర్షణగా మారుతోందని ఆయన తెలిపారు. బిల్ గేట్స్ పర్యటనతో రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని ఆయన కొనియాడారు రాజకీయ ద్వేషంతో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడం జగన్ కు తగదన్నారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని చూసి జగన్ బ్యాచ్ ఓర్వలేక ఇలాంటి దుష్ప్ర చారాలు చేయడం సిగ్గుచేటు అని పాతర్ల రమేష్ విమర్శించారు.

# లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

● ఎముకల పటిష్టతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి ● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి






**విశాఖపట్నం,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరు ఎముకల పటిష్టతపై శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉండే విధంగా శరీరానికి కావాలసిన పోషకాలు తప్పనిసరిగా తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి అన్నారు. లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌తో కలిసి బుధవారం మాల్ ఉద్యోగుల కోసం ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ వైద్య శిబిరం ద్వారా సుమారు 300 మంది లబ్ధి పొందారు. వీరికి హ్యాండ్ గ్రిప్, బిఎమ్ఐ, హెచ్.బి, ఆర్.బి.ఎస్, బి.పి, ఎముక ఖనిజ సాంద్రత, బాడీ కంపోజిషన్ వంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం డాక్టర్.. న్యూట్రిషనిస్ట్ నివేదికలను పరిశీలించి, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి, న్యూట్రిషనిస్ట్ లు డాక్టర్ రాధిక, మాధురి, క్రాంతి, జీఎన్ఎం భాగ్యలత, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ రీజనల్ మేనేజర్ నవీన్, లీ ఫార్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన మస్జిద్ ప్రారంభించిన జమీర్ సాహెబ్..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు,మండలంలో ని ముండ్లపాడు గ్రామం నందు నూతనంగా నిర్మించిన మస్జిద్ ని బుధవారం జమీర్ సాహెబ్ చేతుల ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు దేవాలయాలు క్రిస్టియన్లకు చర్చిలు మన ముస్లిమ్స్ కి మస్జిదులు దైవ చిహ్నాలు అని అన్నారు. మన భారతదేశం సర్వమత సమ్మేళమని ప్రతి ఒక్కరూ వారి వారి మతాన్ని గౌరవించుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. మన మతాన్ని గౌరవిస్తూ పర మతాన్ని కూడా గౌరవించాలని ఆయన భక్తులకు సూచించారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ సోదర భావంతో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న ప్రజలంతా కులమతాలకు అతీతంగా జీవిస్తున్నారని ప్రతి ఒక్కరశీ అన్నదమ్ముల లాగా కలిసి పోతున్నామని ఈ గ్రామంలో నేను జన్మించినందుకు నా జన్మ ధన్యమైందని ఆయన అన్నారు. తదానంతరం ముళ్లపాడు పిఏసిఎస్ అధ్యక్షులు ఉమ్మినేని పుల్లారావు మాట్లాడుతూ మేము మతాలుగా ఏదైనా కులమతాలు అనే భేదం లేకుండా ఈ గ్రామంలో అందరం ఒకే కుటుంబంలా జీవిస్తున్నామని అన్నారు. ముస్లిమ్స్ అల్లాని పూజించిన క్రిస్టియన్లు ఏసుక్రీస్తు ఆరాధించిన హిందువులు కోటి దేవుళ్ళ ను పూజించిన అందర దేవుళ్ళు పరమార్ధం ఒకటే ఖురాన్లో అల్లా చెప్పినా బైబిల్ లో యేసుక్రీస్తు చెప్పిన భగవద్గీతలో ముక్కోటి దేవుళ్ళు చెప్పిన దాని పరమార్థం ఒక్కటే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం పక్కవారికి సహాయం చేయడం పరులను ప్రేమించడం దాని అర్థం అని అన్నారు. అనంతరం మత పెద్దల చేతుల మీదుగా మస్జిద్ నిర్మాణ దాత జమీర్ సాహెబ్ కి ఘన సన్మానం చేయడం జరిగింది. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు గూడపాటి రవి కుమార్, వైస్ ఎంపీపీ గుంటిపల్లి వాసు,ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనారిటీ నాయకులు నాగుల్ మీరా వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో స్వచ్ఛ సామర్ధ్య వికాస శిక్షణ కార్యక్రమం



**నందిగామ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** స్థానిక మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ సర్వేకు సంబంధించిన సామర్థ్య వికాస శిక్షణ కార్యక్రమం బుధవారం బాబుజగజ్జీవనరామ్ భవన్ నందు నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ జి లోవ రాజు,మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి స్వచ్ఛ సర్వేక్షణ సర్వేను విజయవంతం చేయడానికి ప్రతి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, పట్టణాన్ని శుభ్రంగా మరియు ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉండాలని వారు సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో ఈ సంవత్సరం మన పట్టణం మంచి ర్యాంక్ సాధించటానికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేద్దాము అని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ విడుదల చేసిన మార్గదర్శకాలు మరియు సూచనల మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వ్యవహరించి శిక్షణ అందించింది. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా జయ మాధురిమ మరియు హరీష్ పాల్గొని, స్వచ్ఛ సర్వేక్షణ లక్ష్యాలు, అమలు విధానం, ఫీల్డ్ స్థాయి డేటా సేకరణ, పౌర భాగస్వామ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, శుభ్రత ప్రమాణాలు మరియు సర్వేలో అనుసరించాల్సిన విధానాలపై సమగ్రంగా వివరణ ఇచ్చారు.శిక్షణలో భాగంగా ప్రాక్టికల్ అంశాలు, ఫీల్డ్ అమలు చర్యలు మరియు నివేదికల సమర్పణ విధానం గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా సిబ్బందిలో అవగాహన పెరిగి, స్వచ్ఛ సర్వేక్షణలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. పట్టణ పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం, వ్యర్థాల వేరు చేయడం మరియు ఆరోగ్య పరిరక్షణ అంశాలలో సిబ్బంది చురుకుగా పనిచేయాలని సూచించారు. శిక్షణలో పొందిన మార్గదర్శకాలను ఫీల్డ్ స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి వైస్ చైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఏచూరి రాము, అధ్యక్షులు. శ్రీధర్ గ, పట్టణ సెక్రటరీ లక్ష్మి నారాయణ, మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జె. ఫణి శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ కె. దుర్గా ప్రసాద్, నోడల్ ఆఫీసర్,. శ్రీనివాస్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాల సిబ్బంది మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది హాజరై శిక్షణ పొందారు. ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ గోపి కృష్ణ,ఏకాంత్ నాయక్ సోషల్ మీడియా నుండి సత్య, రాహుల్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# వాసిరెడ్డి బెనర్జీ ని పరామర్శించిన జనసేన నేత





**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ మరియు అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బెనర్జీ సతీమణి వాసిరెడ్డి శంకర భవానీ ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని వారి స్వగృహంనకు వెళ్లి ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించి, వాసిరెడ్డి బెనర్జీ ని పరామర్శించిన జనసేన పార్టీ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్... ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ , పెనుగంచిప్రోలు ఎన్ ఎస్ పి, డి సి చైర్మన్ యలమందల నరసింహారావు పెనుగంచిప్రోలు సొసైటీ మాజీ అధ్యక్షులు గింజుపల్లి నర్సయ్య , నల్లపునేని వెంకట నారాయణ , మరియు జనసేన నాయకులు దుడ్ల వినయ్ , అభి తదితరులు పాల్గొన్నారు.

# జె.ఈ.ఈ. మెయిన్స్ లో శ్రీఅక్షర విద్యాసంస్థల విజయ దుందుభి



**నందిగామ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** జె.ఈ.ఈ., మెయిన్స్ – 2026 ఫలితాలలో నందిగామ శ్రీ అక్షర విద్యాసంస్థలు విజయ దుందుభి మోగించారని శ్రీ అక్షర విద్యాసంస్థలు మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి మీడియా కు తెలియజేశారు . కంచికచర్ల కు చెందిన సృంగరి నాగ బృంద శ్రీ 98.92% తో తమ కళాశాల మొదటి స్థానం సాధించగ , పెనుగంచిప్రోలు కు చెందిన నూతలపాటి వాహ్నిత 97.52% తో కళాశాల రెండవ స్థానం సాధించారని , చందర్లపాడు మండలం వెలది కొత్త పాలెం గ్రామానికి చెందిన కొల్లి అభినవ్ సాయి 97.07 % తో కళాశాల మూడవ స్థానం సాధించగ, నందిగామ మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన గరిమిడి లక్ష్మీ గణేష్ 96.71 % తో నాలుగవ స్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి మీడియాతో మాట్లాడుతూ మేము సాధించిన ఈ విజయానికి మా దగ్గర పని చేస్తున్న అధ్యాపక బృందం వారి యొక్క సామర్థ్యాన్ని ఈ ఫలితాలు తెలియ జేస్తున్నాయని అన్నారు . ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందం వారికి మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది తమ విద్యార్థులు సాధించిన కష్టానికి ఫలితం అని ముందు ముందు మరిన్ని విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా నని అన్నారు. ఈ సందర్భంగా తమను ప్రోత్సహించి తమ విజయానికి కారణమైన ఛైర్మన్ గడుపూడి శ్రీరామ్ కు విద్యార్థినీ విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.


## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, అజిత్‌సింగ్‌నగర్, తమ్మిన దుర్గారావునగర్, డోరు నెం.43-106/1-7సి, శివసాయి ప్యారడైజ్, ఫ్లాట్ నెం.101 కాపురస్తులు పిన్నమనేని సత్యనారాయణ గారి కుమారుడు పిన్నమనేని బాలాజీ అను నాపేరిట విజయవాడ పాస్‌పోర్టు కార్యాలయంలో జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.పి8704037 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ది.10-02-2026వ తేదీన బండిపై ఇంటి వద్ద నుండి దాబాకొట్లు సెంటర్‌లో జిరాక్సు షాపుకు వెళ్లుచుండగా మార్గమధ్యంలో జారిపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9248122448


# సీల్డ్ టెండర్, బహిరంగ వేలం ద్వారా లైసెన్స్ హక్కుల ఖరారు.

**మోపిదేవి/అవనిగడ్డ,ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానమునందు ది. బుధవారం ఉదయం నుండి వివిధ కేటగిరీలకు సంబంధించిన లైసెన్సుల మంజూరు నిమిత్తం సీల్ టెండర్ మరియు బహిరంగ వేలంపాట కార్యక్రమం చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి శ్రీ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి పల్లి శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం,ఈఓ ఎన్ .అరుణ ,ఆలయ సూపరింటెండెంట్ శ్రీ అచ్యుత మధుసూదన్ రావు ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాటదారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వీర్ల శ్రీరామ్ కు యాదవ సంఘ నేతల సత్కారం







**విజయవాడ, ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** రెండు తెలుగు రాష్ట్రాల యాదవుల గొంతుక, యాదవ వార్త , వార్తా ప్రభ పత్రిక సంపాదకులు, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ జన్మదినం సందర్భంగా విజయవాడ ఆయన కార్యాలయంలో కలిసి అఖిల భారత యాదవ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ సూర్య యాదవ్, రాష్ట్ర యాదవ నాయకులు అంగిరేకుల రామరాజు యాదవ్, ఆరాధ్యుల సుబ్బారావు యాదవ్, ఢిల్లీ భూపతి యాదవ్,బొల్లిగర్ల శంకర్ యాదవ్, అంబటి, వెంగయ్య యాదవ్, ఉల్లాకుల నీలకంటేశ్వర రావు యాదవ్, ప్రముఖ పారిశ్రామిక వేత్త మందల సూర్యనారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188